నవతెలంగాణ 1

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట

శుక్రవారం 20 జనవరి 2023



ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని పొచపూర్ గ్రామానికి చెందిన చాంద్ పాషా, కామారెడ్డి జిల్లా మండల కేంద్రమైన పిట్లంలో నూతనంగా చాంద్ పాషాకు నిర్మించిన సిటీ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హనుమాన్ షిండే పాల్గొని చాంద్ పాషాకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చాంద్ పాషా ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రామ్ సింగ్, సిర్గాపూర్ జడ్పీటిసి రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన ఖేడ్ ఆర్టీసీ డిపో



నవతెలంగాణ-నారాయణఖేడ్

టీఎస్ ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో ఏర్పాడ్డ నాటినుంచి ఇప్పటివరకు రాని ఆదాయం ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చిందని.. ఈయేడు ఖేడ్ డిపో చరిత్ర సృష్టించిందని డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. కార్మికుల కృషి వల్ల ఆదాయం రావడం గర్వకారణమన్నారు. గతంలో ఎప్పుడు కూడా ఇంత ఆదాయం రాలేదన్నారు. డిపో ఈనెల 18 తారీకు నాడు రూ.14 లక్షల 50 వేల రూపాయలు ఒక రోజు ఆదాయం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.డిపోలో ఉద్యోగులతో ఇందుకు సహకరించిన అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ధనంజయ, సూపర్వైజర్లందరూ, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు. సెక్యూరిటీ సిబ్బందితో స్వీట్లు పంచుకొన్నారు. ప్రతీ ఒక్కరికీ డిపో మేనేజర్ మల్లేషయ్యా ధన్యవాదాలు తెలిపారు.

నేడు పీహెచ్‌సీలో అదనపు గదులను ప్రారంభించనున్న కలెక్టర్

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఉన్న పడకగదులు ఓపిల సంఖ్య పెరిగి సరిపోకపోవడంతో బదిలీపై వెళ్లిన డాక్టర్ మజీద్ కృషితో పీహెచ్సీ ఆవరణలో మరో రెండు అదనపు గదుల నిర్మాణానికి నాంది పడింది. ఎల్అండ్‌టి సహకారంతో మెటర్నిటీ వార్డు, ఆప్తల్మాలజీ క్లినిక్, గదులను నేడు జిల్లా కలెక్టర్ శరత్, ఇన్చార్జి డి ఎం అండ్ హెచ్ ఓ గాయత్రీ దేవి ప్రారంభించనున్నట్లు ఆస్పత్రి అధికారులు పేర్కొన్నారు.



వివాహ విందులో పాల్గొన్న తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తల కష్టసుఖాల్లో పాల్గొంటూ వారికి చేయూతరనివ్వడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ తన్వీర్ అన్నారు. గురువారం కోహిర్ మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ వార్డ్ మెంబెర్ సలీం సోదరి వివాహానికి హాజరై నూతన వధూవరులకి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ నర్సింలు, నాయకులు సాయి, ప్రణీత్ రెడ్డి, సీనియర్ నాయకులు సాయిలు రాజ్ కుమార్, నవీద్, గోవర్ధన్ రెడ్డి, ముదశీర్, ఆజం, అక్బర్, అసద్ తదితరులు పాల్గొన్నారు.



హనీఫ్ కూతురు వివాహానికి హాజరైన నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

కోహిర్ మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన మహ్మద్ హనీఫ్ కుమార్తె వివాహానికి టీపీసీసీ నాయకులు వై.నరోత్తం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోహిర్ జెడ్పీటీసీ రాందాస్, మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు మహ్మద్ యూసుఫ్, శౌకత్ అలీ, తహసిం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. దీనితో పై చదువులకు వెళ్లే విద్యార్థులు స్కాలర్షిప్స్ రాక ఫీజులు కట్టాల్సి వస్తుందన్నారు .అలాగే హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఏరియా కార్యదర్శి రాజేష్ ఉప అధ్యక్షులు దుర్గాప్రసాద్ మల్లేష్ చంద్రవర్ధన్ హత్విక్ అతిక్ శివకుమార్ శ్రీకాంత్ సాయి శివకుమార్ తదితరులు ఉన్నారు

జోగిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా వర్మ



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఏజిపిగా సీనియర్ న్యాయవాది, జోగుపేట మున్సిపల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు హరినారాయణ వర్మ నియామకం అయ్యారు. గురువారం ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. తనకు ఏజీపీగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-మనూర్

ఎండలంలోని బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున గుర్తు తెలియని శవం లభ్యమైంది. గురువారం మంజీరా నది ఒడ్డున ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి.. పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు సుమారు 40 నుండి50 ఏండ్ల వయస్సు ఉంటుందని పోలీసులు తెలి పారు. తెలుపు రంగు దోతీ, నలుపు రంగు శ్వెటర్, తెలుపు రంగు షర్ట్ ఉన్నద న్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సెలెక్షన్స్ ట్రైల్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను 12-18 మధ్య వయస్సు గల సమర్థవం తులైన క్రీడాకారులకు సాయి ట్రైనింగ్ సెంటర్ జియంసీ బాలయోగి స్టేడియంలో, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, ఎల్‌బి నగర్‌లో జనవరి, 31 మరియు ఫిబ్రవరి1, 2023 సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహిస్తున్నట్టు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రామచందర్ రావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్చెరీ, బాలికలు మాత్రమే, అథ్లెటిక్స్ బాలికలు బాలురు (నాన్ రెసిడెన్షియల్ మాత్రమే), హాకి బాలికలు మరియు బాలురు (రెసిడెన్షియల్), కబడ్డీ బాలురు (రెసిడెన్షియల్అండ్ నాన్ రెసిడెన్షియల్) జిమ్నాస్టిక్స్ - బాలికలు మరియు బాలురు (నాన్ రెసిడెన్షియల్ మాత్రమే) మాత్రమే అర్హులన్నారు. ఆసక్తి, అర్హతలు గల బాలబాలికలు ఈనెల 31 మరియు ఫిబ్రవరి 1న నిర్వహించే ఎంపిక శిబిరాలకు హాజరు కావాలని సూచించారు.

రోడ్లపై నీరు.. నడిచేదెలా ?



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

రాష్ట్రంలో దాదాపు 140 మున్సిపాల్టీల్లో.. బొల్లారం మున్సిపల్ పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని.. రోడ్ల పైనే నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తు తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నేత గుండ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ టెంపుల్ నుండి జ్యోతి థియేటర్ వరకు పొద్దున లేస్తే వేలమంది నడుచుకుంటూ వెళ్తారని.. వారందరూ నానా అవస్థలు పడుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు ఈ దుస్థితి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇప్ప టికైనా మున్సిపాల్టీ అధికారులు స్పందించి.. రోడ్లను బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి







నవతెలంగాణ హవెలిఘనపూర్

శరీరంలో అత్యంత సున్నితమైనది జ్ఞానేంద్రియాలని, వయస్సు పైబడుతున్న, చూపు మందగిస్తున్న వారు అలక్ష్యం చేయక వెంటనే కంటి పరీక్షలు చేసుకొని సరైన కళ్ళజోడు వాడాలని, అవసరమైతే కంటి శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి ఎంపీపీ నారాయణరెడ్డి, జెడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ అర్చన శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ నర్సాపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ భాగస్వాములై పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్స్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఎల్లారెడ్డి గూడ తండా, తిరుమల పూర్ గ్రామాల్లో వారు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సిడిపిఓ హిమా భార్గవి ,జడ్పిటిసి బాబ్యా నాయక్ ,ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, ఎల్లారెడ్డి గూడ సర్పంచ్ సంతోష్ బిక్కు నాయక్ , తిరుమలపూర్ సర్పంచ్ కవిత ,పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, నాయకులు అశోక్ గౌడ్, సత్యం గౌడ్ ,భోగ శేఖర్, మన్సూర్, గొర్రె వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు శివకుమార్ రవి జితేందర్ రెడ్డి సేనాధిపతి ఎంపీటీసీ సంధ్యారాణి తదితరులు ఉన్నారు

కంటివెలుగు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

నర్సాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో కంటి వెలుగు కేంద్రాన్ని గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ హరీష్ సందర్శించి పరిశీలించారు, కంటి వెలుగు కేంద్రానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి అద్దాలు మందులు ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు,

కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వైద్యాధికారి చందు నాయక్, ఎంపీడీవో మార్టిన్ లూథర్, తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ కవిత రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి తారా సింగ్ ఉన్నారు,



ఇరిగేషన్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని ఇరిగేషన్ శాఖకు చెం దిన వివిధ కుంటలు, చెరువులు, అక్రమలకు గురై ప్లాట్లుగా మారుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంలో అం తర్యం ఏమిటని ఎమ్మెల్యే మాణిక్యరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ.. ఇరిగేషన్ శాఖ అధికారుల పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని హితవు పలికారు. గతంలో మిషన్ కాకతీయ కింద పనులు మంజూరైన ఇరిగేషన్ కుంటల్లో నేడు కాలువలుగా మార్చి ప్లాట్లు వేసే విక్రయిస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని.. ఈ విషయమై ఇదివరకే ఇరిగేషన్ అధికారులకు ఆ యా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆయా వెంచర్లు ప్రారంభం కాకముందే గతంలో ఉన్న అధికారులు ఎన్వోసీలు ఎలా ఇస్తారో తెలపాలని ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

మహిళా అభ్యున్నతికి కృషి



నవతెలంగాణ-జిన్నారం

మహిళ అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదగాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో కొనసాగుతున్న ఉచిత మహిళా కుట్టు శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉచిత కుట్టు శిక్షణ ఏర్పాటు చేశారు. మూడు నెలల కోర్సు పూర్తి చేసిన మహిళలను ఈ సందర్భంగా స్థానిక నేతలతో కలసి ఎమ్మెల్యే అభినందించారు. త్వరలో తానే స్వయంగా వచ్చి విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా మణులు అందరికీ సర్టిఫికెట్లు అందజేస్తానన్నారు. ఉచిత కుట్టు మిషన్ కేంద్రం ఏర్పాటు చేసినందుకుగాను మహిళలు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీ ఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్,స్థానిక సర్పంచ్ అంతి రెడ్డి లావణ్య శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఎంపిటిసి కొరబోయిన లావణ్య నరేష్,గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు, కుట్టు శిక్షణా కేంద్రం నిర్వాహకులు,మహిళా ప్రతినిధి లత బృందం, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 13వ వార్డులో రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులకు గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌తో కలిసి రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన రెండు నూతన పార్కులను ప్రారంభించారు. 13వ వార్డులో పర్యటించి వార్డు ప్రజలతో ఆప్యాయంగా పలకరించి, తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. నిధులు మంజూరు విషయంలో ఎంతగానో కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డిలో జరిగిన అభివృద్ధి కొంత అయితే జరగాల్సిన అభివృద్ధి కొండంత ఉంది అని అన్నారు. వార్డులో సుదీర్ఘంగా అత్యవసరమైన అపరిష్కృతంతో ఇబ్బంది పెడుతున్న ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తావన్నారు.ప్రజల కోరిక మేరకు ప్రాధాన్యత ఇస్తు వార్డులో సవస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. రూ.1.20 కోట్ల తో సీసీ రోడ్లు.. రూ.30 లక్షలతో డ్రైన్ లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. జరుగుతున్న పనుల్లో బాధ్యతతో నాణ్యతతో జరిగేలా ప్రజలు చూడాలి అని అన్నారు. వార్డు ప్రజాల సంతోషమే ప్రజా ప్రతినిధులకు కొండంత అండ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజర్షీ షా, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి కమీషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్మెన్ శంకరి లతా విజయేందర్ రెడ్డి, డీఈఈ ఇంతియాజ్, కౌన్సిలర్లు రామప్ప, లావణ్య ప్రభుగౌడ్, విష్ణువర్ధన్, ప్రదీప్, స్వప్న నర్సింలు, జి.వి శ్రీనివాస్, దిడ్డి విఠల్, నక్క మంజులతా నాగరాజ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సింలు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు కలసి పాల్గొన్నారు.

అనాథ పిల్లలకిచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పియస్ సంగారెడ్డి జిల్లా నాయకులు అబ్రహాం మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ పక్షాన స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావ్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనాథ పిల్లల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదన్నారు. గతనెల రోజులుగా అనాథ పిల్లల జీవితాలను అధ్యయనం చేయడం కోసం నేరుగా వివిధ అనాథాశ్రమాల్లో వారిని కలిసి అనేక విషయాలు గమనించామన్నారు. వారి జీవితాలు ఎంతో హృదయ విధారక రంగా ఉన్నాయన్నారు. మానవత దృక్పథంతో కొందరు వ్యక్తులు ప్రైవేట్‌గా అనాథాశ్రమములు నిర్వహిస్తున్నా, వారికి ప్రభుత్వం నుండి లభించే సహకారం అంతంత మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 23వ జూన్ 2015న అనాథ పిల్లలకు అమ్మ, నాన్న ప్రభుత్వమే అవుతుందని, అనాథలకు జిల్లా కో గురుకులం ప్రారంభిస్తామని.. వారికి ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిసుందని, యాదగిరి గుట్ట వద్ద రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని ఆహ్వానించి ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఏడున్నర ఏండ్లు గడుస్తున్నా అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. అంతేకాదు 8వ జనవరి 2022న కేటీఆర్ నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘం అనాథ పిల్లలకు స్మార్ట్ కార్డులు అందిస్తామని, తద్వారా వారికి కుల, ఆదాయ మరియు ఎలాంటి ధృవీకరణ పత్రాలు అవసరం లేదని, కెజి నుండి పిజీ వరకు ఉచిత విద్యా అందిస్తామని, గురుకులాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా అనాథ పిల్లల సంక్షేమానికి దేశం గర్వపడేలా 5. చట్టం తెస్తామని మంత్రి వర్గ ఉప సంఘం సిఫార్సును కేటీఆర్ ప్రకటించారన్నారు. ఏడాది గడిచినా ప్రతిపాదనలు అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఎమ్మెస్పీ నియోజకవర్గ నాయకులు జైరాజ్, ఎమ్మార్పీయస్ నాయకులు మధు, ప్రసాద్, అలిగే రాజు, సుకుమార్, పరుశురాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ కంటి వైద్య పరీక్షలు



నవతెలంగాణ-కొండపాక

కంటి వెలుగు శిబిరాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు కొండపాకలోని కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా శిబిరంలో కంటి వైద్య పరీక్షల తీరును పరిశీలించారు సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ మంత్రి హరీష్ రావుల ఆదేశాల మేరకు జిల్లాలో 45 వైద్య బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో 100 పని రోజులలో కంటి వైద్య శిబిరాల నిర్వహించి జిల్లాలోని ప్రజలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.కొండపాక పెద్ద గ్రామ పంచాయతీ ఐనందున దాదాపు 3 వేల జనాభాకు కంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని అందుకోసం రెండు వారాలు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని కొనసాగించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కాశీనాథ్, జడ్పిటిసి అశ్విని, ఎంపీపీ సుగుణ, సర్పంచ్ మాధురి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, తహసిల్దార్ రామేశ్వర్ ఎంపీడీవో రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో ప్రారంభించిన ప్రతాపరెడ్డి..

కుకునూరు పల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గురువారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులోకి కంటి వైద్యాన్ని సీఎం కేసీఆర్ తీసుకువచ్చాడని అన్నారు. ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్, నాయకులు అహమ్మద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికి క్వింటాకు రూ.12వేలు చెల్లించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, సదాశివపేట

పత్తికి కనీస మద్దతు ధరగా క్వింటాకు రూ.12వేలు చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ హాజరై మాట్లాడుతూ.. పత్తికి కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.6380 మాత్రమే ఇస్తున్నదన్నారు. కానీ రైతుల వద్ద మధ్య దళారులు మార్కెట్ దోపిడిదారులు సిండికేట్‌గా ఏర్పడి రైతుల వద్ద తీసుకున్నాక.. పది నుంచి 14 వేల రూపాయలు వరకు అమ్ముకొని రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వమే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ.12 వేలు డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ ఏకకాలంలో లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలని, ఎరువులు మరియు విత్తనాలు 100శాతం సబ్సిడీ కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపై ఒత్తిడి తెచ్చి కొనుగోలు చేస్తున్న మధ్య దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఏవో వినతిపత్రం సమర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు బి.యాదవ రెడ్డి ,శ్రీనివాస్, సంగమేశ్వర్ రెడ్డి, నాయకులు రామచందర్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

రైతులతో సమావేశం..

సదాశివపేట మండలం ఎల్లరం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులతో జిల్లా కార్యదర్శి జయరాజు గురువారం సమావేశం నిర్వహించి పత్తిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా లో ప్రత్తి పంట రైతులను ఆదుకోవాలని, క్వింటాకు రూ.12వేలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు అశోక్, రైతులు బాలయ్య, రత్నయ్య ఆనందం తదితరులు పాల్గొన్నారు.

డైలీ వేజ్ కార్మికులకు రూ.21వేల కనీస వేతనమివ్వాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

హాస్టల్ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులకు రూ.21,000 కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఆఫీస్ ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను అమలు చేయకుండా, కార్మికుల శ్రమదోపిడి చేస్తూ నెలల తరబడి వేతనం ఇవ్వకుండా ఆరు నుంచి పది నెలలు వేతనాలు పెండింగ్లో ఉంచి కార్మికులకు ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే కనీస వేతనం రూ. 21000 ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, సుప్రీం కోర్ట్ తీర్పు అమలు చేయాలన్నారు. ప్రతినెలా ఏడో తేదీలోపు జీతాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రతినెలా వేతనాలు ఇవ్వని ఏజెన్సీలు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకి వినతిపత్రం అందజేశామన్నారు. హాస్టల్ వర్కర్స్ అంబోజీ, రమేష్ రాఖి, మల్లేష్, మఛ్చేందర్ హరి సింగ్, లక్ష్మీ ,శారద శాంతాబాయి ,కాంతమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఖమ్మం సభ సక్సెస్



నవతెలంగాణ-గజ్వేల్

ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్‌భారీ బహిరంగ సభ సక్సెస్ అయిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు గజ్వేల్ ప్రజ్ఞా పూర్ 3వ వార్డ్ కౌన్సిలర్ మరికంటి వరలక్ష్మి కనకయ్య అనా న్నరు. గురువారం నవతెలంగాణతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ తలపెట్టిన బీఆర్ఎస్ మొదటి సభ విజయ వంతం అవడంతో కార్యకర్తల్లో ఉత్సవాన్ని నింపిందన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని.. ఖమ్మంలో పెట్టిన సభ దేశ చరిత్రలోనే నిలిచిందన్నారు. కేసీఆర్ లక్ష్యం పెట్టుకున్నారని దాని అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలుగా నాయకులుగా తామంతా కేసీఆర్ బాటలో నడుస్తామని వారు చెప్పారు.. ముఖ్య మంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దుతుందన్నారు. గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి ఇటీవల రూ.23 కోట్ల పనులు ప్రారంభించినట్లు చెప్పారు. బీఆర్ ఎస్ నాయకుడిగా, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులుగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. కేసీఆర్ కిట్టు, ఆసరపెంచిని, రైతు బంధు, రైతుబీమా, రుణ మాఫీ, కళ్యాణలక్ష్మి, షాద్ ముబారక్ లాంటి పథకాలు దేశ ప్రజలకు అందించాలని లక్ష్యంతో బీఆర్ఎస్ ముందుకు వెళుతుం దన్నారు. తామంతా కేసీఆర్ వెంటనే ఉంటామన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-కంది

అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే మహనీయుల ఆశయ సాధనకు యువత ముందుండాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కృష్ణమూర్తి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.. గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) 2023 మహనీయుల క్యాలెండర్‌ను కంది మండలం లోని బాలాజీ మెడికవర్ హాస్పిటల్‌లో డాక్టర్ శ్రీధర్,న్యూరో హాస్పిటల్ చైర్మన్ ప్రముఖ న్యూరో సర్జన్ వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహనీయుల ఆశయాలు లక్ష్యాలు ప్రతిభింబించే విధంగా మహనీయుల ఫోటోలు నినాదాలతో కెవిపిఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయ మన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి కేవీపీఎస్ కృషి చేస్తున్నదన్నారు. మానిక్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగింద న్నారు. అంబేద్కర్, పూలే,కారల్ మార్క్స్, పెరియార్, నారాయణ గురు, సాహు మహారాజ్,నెల్సన్ మండేలా ప్రజల కోసమే జీవితాంతం నిస్వార్థంగా సేవ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎస్ఆర్ శంకరన్, కృష్ణన్ మహనీయుల చిత్రప టాలు నినాదాలతో ఉన్న కెవిపిఎస్ క్యాలెండర్ తీసుకు రావడం జరిగిందన్నారు. కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్ ఓయూ జేఏసీ నాయ కులు భానుతేజ, మిషన్ జై భీమ్ అధ్యక్షులు బేలూరి సురేష్, సమత సైనిక్ దళ్ ఉపాధ్యక్షులు బస్వరాజ్, అంబేద్కర్ సంఘం నాయకులు గార్లపల్లి సాగర్,ముద్దయిపేట్ రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లో విద్యాబోధన అస్తవ్యస్తం?

నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రభుత్వం నాణ్యమైన విద్య అందిస్తున్నామని చెప్తున్నప్పటికీ.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లోని ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన సక్రమంగా జరగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా అమీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో రెండు నెలలుగా ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రావడం లేదని.. దీంతో విద్యాబోధన సక్రమంగా జరగడం లేదని చాల్కి కాంప్లెక్స్ హెచ్ఎం మీనా కుమారి ఆరోపించారు. ప్రైవేట్ వాలంటీర్‌తో విద్యార్థు లకు విద్య బోధన చేయడం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిపి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



గుర్తు తెలియని డీసీఎం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో పనిచేస్తున్న జంగంపేట కు చెందిన వెంకటేష్ అనే కార్మికుడు విధులు ముగించుకుని ఇంటికి వెళ్ళుతుండగా సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఓ గుర్తు తెలియని డీసీఎం ఢీ కొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత్త, మానవతా వాది, బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి హుటాహుటనా ఘటనా ప్రదేశానికి వెళ్లి 108 పిలిపించి ధైర్యం చెబుతూ స్థానిక ఆసుపత్రికి తరలించారు. దీంతో బాధితుని కుటుంబ సభ్యులు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





అధునాతనమైన జపాన్ పద్ధతిలో వరినాటు

నవతెలంగాణ-గుమ్మడిదల

జపాన్ రాష్ట్రంలో అధునాతనమైన పద్ధతుల్లో వేసుకున్న నాటును గుమ్మడిదల గ్రామానికి చెందిన.. రాష్ట్ర రైతు సంఘాల సలహా దారుడు మద్దుల బాల్‌రెడ్డి తనపంట పొలంలో ఎకరాకు రూ.4500 చొప్పున పురుషులతో రెండున్నర ఎకరాల పంట పొలాన్ని వరి నాటు వేయించారు. ఈ పద్ధతి ద్వారా వరి నాటు వేయిస్తే కలుపు ఖర్చులతో పాటు ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయని.. వ్యవసాయ అధికారుల సూచన సలహాల మేరకు ఈ నాటును వేయిస్తున్నానన్నారు. గ్రామంలోని రైతులందరూ వేస్తున్న మైనటువంటి వరినాటు పద్ధతులను ప్రత్యేకంగా పంట పొలం వద్దకు వచ్చి సందర్శిస్తున్నారు. తనను ఆదర్శంగా తీసుకొని రైతులు ఈ పద్ధతిన నాట్లు వేసుకోవాలన్నారు. రైతు ఎప్పుడు తన జీవితం ఉన్న నాలుగు పంటలు పండించి దేశానికి అన్నం పెట్టే విధంగా ఆదర్శంగా నిలవాలని కోరారు.

రెండో విడత కంటి వెలుగు ప్రారంభం

రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వంద రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం ఖమ్మంలో సీఎం కేసీఆర్ రెండో విడత కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించగా.. గురువారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయ్యాయి.

- పలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు





























నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే మొదటిసారిగా ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, కంటి అద్దాలు పంపిణీ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్‌చెరు పట్టణంలోని లయన్స్ క్లబ్ లో ఏర్పాటుచేసిన కంటి వెలుగు రెండో విడత శిబిరాన్ని గురువారం ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభిం చారు. అనంతరం స్వయంగా కంటి పరీక్షలు చేసుకుని డాక్టర్లు సూచించిన విధంగా అద్దాలను తీసుకున్నారు. అనం తరం పటాన్‌చెరు మండల పరిధిలోని భానూర్, రుద్రా రం, చిట్కుల్ గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఏర్పా టు చేసిన కంటి వెలుగు శిబిరాలను జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి సందర్శిం చారు. డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, ఎంపీపీ సుష్మా శ్రీ వేణు గోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, బల్దియా డిప్యూ టీ కమిషనర్ బాలయ్య, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఏఎంసీ చైర్మెన్ విజయ్ కుమార్, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్ మనోహర్ రెడ్డి, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి జైపాల్, పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

రుద్రారం శిబిరంలో సిబ్బందిపై కలెక్టర్ అసహనం..

మండలంలోని రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శరత్‌కుమార్, అదనపు కలెక్టర్ రాజర్షి షా కంటి చూపును పరీక్షించుకోడానికి వచ్చిన వారి పేర్ల నమోదు ప్రక్రియ సరిగ్గా లేదని విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వైద్య సిబ్బంది పనితీరుపై కలెక్టర్ శరత్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు.

సదాశివపేట : మండలంలోని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్‌తో కలిసి కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ వందరోజుల కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మెన్ మాట్లాడుతూ.. కంటి వెలుగు పథకం పేదలకు ఎంతో ఉపయోగకరమన్నారు. సర్పంచ్ గంగయ్య, ఎంపీటీసీ సత్యానారాయణ, ఎస్పీ రమణ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజర్షి షా, డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయత్రి దేవి, ఎంపీపీ యాదమ్మ, జెడ్పీటీసీ శ్రీదేవి, మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో పూజ, రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, కార్యదర్శి అరిపోద్ది, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని వార్డు నెంబర్ 1, వార్డు నెంబర్ 17లో ఎమ్మెల్యే మాణిక్‌రావు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశ విదేశాల్లో కూడా చర్చింపబడుతున్నాయన్నారు. జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శంకర్ నాయక్, ఆత్మ కమిటీ ఛైర్మెన్ పెంట రెడ్డీ, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మోహియోద్దీన్, మాజీ మున్సిపల్‌చైర్మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని హోతీబి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. డీఎంఅండ్ హెచ్ ఓ గాయత్రీ దేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమేష్ బాబు, ఆత్మ కమిటీ ఛైర్మెన్ పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పుల్కల్ మండలాధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన కంటి వెలుగు పథకానికి ఆమె ప్రత్యేకంగా హాజరై ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుల్కల్ ఎంపీడీవో మధులత, సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, ఉప సర్పంచ్ నర్సింలు, సొసైటీ డైరెక్టర్ మహేష్ బాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్ వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్, భారతీయ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐసి కమ్యూనిటీ హాల్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మహిళా భవనం లలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు రెండో విడత పరీక్షా కేంద్రాలను గురువారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, రామచంద్రపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ పటాన్చెరు సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, వైద్యాధికారులు, పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాయకోడ్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జెడ్పీటీసీ మల్లికార్జున పాటిల్, ఎంపీపీ మమతా అశోక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రమైన రాయికోడ్‌తో పాటు దల్తాబాద్ గ్రామాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బసవరాజ్ పటేల్, మాజీ డిసిఎంఎస్ చైర్మెన్ సిద్ధాన్న పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, డాక్టర్ శ్రవణ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వర్, సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ ,ఎంపీటీసీ మొగులప్ప, నిరంజన్, ఉపసర్పంచ్ రామకృష్ణ ,నాయకులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమం అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని బొల్లారం మున్సిపాలిటిలో ప్రారంభించారు. ప్రజలకు కంటి పరీక్షలను వైద్యుల బృందం నిర్వహించిన అనంతరం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదటి విడత ప్రారంభించి అనేకమందికి కంటి అద్దాలను అందించారని, తిరిగి రెండో విడత కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టారన్నారు. బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, బొల్లారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి , కౌన్సిలర్లు నీహారిక, గోపాలమ్మ, రాధా, చంద్రయ్య, ఆ.ర్వో శ్రీధర్ , శ్రీనివాస్ రెడ్డి, యాదిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ నిర్మల, డాక్టర్ రాధిక, ఫణి, చంద్రారెడ్డి, చక్రపాణి, వెంకటయ్య, వైద్య, అంగన్వాడి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : ఆందోల్ మండలంలోని నేరేడు గుంట, అక్సాన్పల్లి గ్రామాలలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, గ్రామాల సర్పంచులు చందులత మల్లప్ప, నరేందర్ రెడ్డి జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మల్లయ్య కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యే చంటిక్రాంతి కిరణ్ జోగిపేటలో ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు ప్రజలకు ఓ వరం లాంటిది అన్నారు. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, జోగుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, మున్సిపల్ కౌన్సిలర్స్ దాకూరి శంకర్, దుర్గేష్, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు రవీందర్ గౌడ్, గాజుల అనిల్ కుమార్, షకీల్, సత్యం, సంతోష్, శ్రీధర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : సిర్గాపూర్ గ్రామ పంచాయితీ కల్హేర్ మండలంలోని ఖానాపూర్ కె గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ శిబిరాన్ని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీపీలు మహిపాల్ రెడ్డి, గుర్రపు సుశీల అంజయ్య, జడ్పిటిసిలు రాఘవరెడ్డి, నరసింహారెడ్డి, అత్మ కమిటీ చైర్మన్ రాంసింగ్, సర్పంచ్ కవిత గోపాల్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అలీ, ఎంపి టిసి అంజయ్య, మెడికల్ ఆఫీసర్లు విజయ్ కుమార్, జేబా, క్యాం ప్ డాక్టర్స్ పవన్ కళ్యాణ్ , భగవాన్, సిహెచ్‌ఓ ఏక్నాథం, నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలో అంతారం గ్రామంలో గురువారం నాడు కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని అంతరం సర్పంచ్ ఎడ్ల శంకర్ ఆధ్వర్యంలో మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ జెడ్పిటిసి సభ్యురాలు మీనాక్షి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా అధికారులు చూసుకోవాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజనీ దేవి, వైద్యాధికారిణి సంధ్యారాణి ఎస్ ఐ చాల్లా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని న్యాల్‌కల్ ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ బి. స్వప్న అన్నారు. మండలంలోని మిర్జాపూర్ (బి), న్యాల్ కల్, ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో న్యాల్‌కల్, ముంగి, రుక్మాపూర్ గ్రామ పంచాయతీల్లో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. సర్పంచులు రుక్మాపూర్ స్వరూపా నరసింహారెడ్డి , శివ శంకరయ్య స్వామి, అనిత, ఎంపీటీసీ విజయలక్ష్మి, డీఎల్పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు హర్షవర్ధన్ రెడ్డి, శ్వేత ప్రియ, రూపేన్ చక్రవర్తి, మండల నాయకులు నరసింహారెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు డిప్యూటీ డిఎంహెచ్‌ఓ..

రుక్మాపూర్, న్యాల్‌కల్ ఏర్పాటు చేసిన కంటివెలుగు కేంద్రాలను డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ శంకర్ సందర్శిం చారు. సెంటర్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేదో అడిగి తెల్సుకున్నారు.

అమీన్‌పూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇంత చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు మొదటి రోజు వైద్య శిబిరాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఖమ్మం బీఆర్ఎస్ బహిరంగ సభలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చేతుల మీదుగా ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని.. దేశంలో ఎక్కడో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో ఈ యొక్క కార్యక్రమం అమలు కావడం గొప్పవిషయమన్నారు.కంటి వెలుగు నియోజకవర్గ ప్రత్యేక అధికారి సంగారెడ్డి డీఆర్‌డీఓ సిహెచ్ శ్రీనివాసరావు, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ.సుజాత, రెండో వార్డు కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, కౌన్సిలర్ మంజుల ప్రమోద్ రెడ్డి, స్థానిక నాయకులు లింగం గౌడ్, వడ్లకాలప్ప, చంద్రశేఖర్ తో పాటు వైద్యాధికారుల బృందం, సిబ్బంది మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మెన్

రెండో విడత కంటి వెలుగు మొదటిరోజు భాగంలో భాగంగా వైద్య శిబిరానికి తరలివచ్చిన పేద ప్రజలకు, సిబ్బం దికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజన వసతులను స్థానిక మున్సిపల్ చైర్మెన్ పాండు రంగారెడ్డి ఏర్పాటు చేయించారు. దగ్గరుండి వారికి చైర్మన్, మున్సిపల్ కమిషనర్ సుజాత చేతుల మీదుగాభోజనాన్ని అందించారు.

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మొదటి రోజులో భాగంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జీ. లావణ్య శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ సుజాతతో కలిసి ఆయన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటి పరిధిలో 13వ వార్డు లోని మల్లారెడ్డి నగర్ కాలనీ కమ్యూనిటీ భవనంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. స్థానిక కౌన్సిలర్ జీ. లావణ్య శశిధర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యూనిస్, స్థానిక నాయకులు, కంటి వెలుగు వైద్య, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామ పంచాయతీలో అమీన్‌పూర్ జెడ్పిటిసి, సంగారెడ్డి జిల్లా జెడ్పిటిసీల పోరం జిల్లా అధ్యక్షులు గంగుల సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఈర్ల దేవానంద్ ముదిరాజ్ చేతులమీదుగా కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో మల్లేశ్వర్, ఎంపిఓ రాజకుమార్ గౌడ్, సర్పంచ్ పట్నం నర్సమ్మ, ఉపసర్పంచ్ హెచ్చి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సందర్శించిన ఎమ్మెల్యే..

సుల్తాన్‌పూర్ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సందర్శించారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జెడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, ఎంపీపీ ఈర్ల దేవానంద్, సర్పంచ్‌పట్నం నర్సమ్మ, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : ఖేడ్ మున్సిపాల్టీలోని మొదటి వార్డ్ చాందాంపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్‌లతో కలిసి కంటి పరీక్ష చేసుకున్న వారికి కంటి అద్దాలను అందించారు. మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్,వైస్ చైర్మన్ పరశురాం, స్థానిక కౌన్సిలర్ పుటాల కవిత, విట్టల్,కౌనిలర్ మాజిద్, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు గౌస్ చిస్తి, నాయకులు సత్యం సేట్, కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండలం కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిన్నారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్,జిన్నారం వెంకటేశం గౌడ్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఎల్పిఓ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో రాములు, జిన్నారం సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, వైద్య నిపుణులు డాక్టర్ కోమలి, డాక్టర్ నిహారిక, ఉపసర్పంచ్ సంజీవ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : కంటి వెలుగు రెండో దశ కార్యక్రమాన్ని గురువారం సంగారెడ్డి పట్నంలోని వార్డ్ నెంబర్ 1, 14, 20, 27 గల శిశు మందిర్, పి హెచ్ సి ఇంద్ర కాలనీ, సాయి గ్రేస్ స్కూల్ సెంట్ ఆంటోనీ డిగ్రీ కాలేజ్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి ప్రారంభించారు. ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైస్ చైర్మెన్ శంకరి లతా విజయేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్లు ఉమ మహేశ్వరి, నక్క మంజులత నాగరాజ్ గౌడ్, సోహేల్, నాయికోటి రమేష్, మందుల నాగరాజ్, డీఈఈ ఇంతియాజ్, వాసు ప్రదీప్ వైద్యబృందం,అధికారులు కలసి పాల్గొన్నారు.

కోత్లాపూర్‌లో కంటి వెలుగు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి సర్పంచ్ సందీప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో రవీందర్, ఎం ఓ అర్చన ఏపిఎం ఎంపీటీసీ వార్డు మెంబర్స్ ఆశ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మడిదల : గుమ్మడిదల గ్రామంతో పాటు కానుకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను గురువారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. అర్హులైన వారికి మండల ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అద్దాలను అందజేశారు. గుమ్మడిదల కంటి వెలుగు క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొలన్ నిహారిక, డాక్టర్ మానస ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ మధుకర్, ప్రత్యూష, పర్యవేక్షణలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, కానుకుంట ఉపసర్పంచ్ పలుగు గోవర్ధన్ రెడ్డి, కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ టి రామేశ్వర్, ఎంపీవో దయాకర్‌రావు, హెచ్‌ఈఓ శ్రీనివాస్,సూపర్వైజర్ దుష్యంతరావు, రాజమణి, పీహెచ్సీ సూపర్వైజర్ చంద్రకళ, ఐకెపి ఎపిఎం అధికారి శివకుమార్, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, ఆరోగ్య కేంద్రం కార్యకర్తలు స్వరూప, ఎస్తార్, వసుంధరతదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : రుపేదలకు అండగా ఉండి కంటి చూపు నివ్వడం కోసం కంటి వెలుగు పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తీసుకురావడం ఎంతో హర్షించదగ్గ విషయమని జడ్పిటిసి పత్రి అపర్ణ పేర్కొన్నారు గురువారం మండలంలోని గొర్రెకల్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాం ను జెడ్పీటీసీ పత్రి అపర్ణ ఎంపీపీ పత్రి కృష్ణవేణి నర్సింలు, వైస్ ఎంపీపీ నాగరాణి బసవరాజ్, మండల స్పెషల్ ఆఫీసర్ ఫిరంగి ఎంపీడీవో జగదీశ్వర్, ఎంపీఓ యూసుబ్‌తో కలసి ప్రారంభించారు. మొదటిరోజు నూట మూడు మందికి పరీక్షలు నిర్వహించగా 20 మందికి కంటి అద్దాలను అందజేశారు. 17 మందికి వారం పది రోజులలో పోస్టులో కంటి అద్దాలు ఇంటి వద్దకే వస్తాయన్నారు. కార్యదర్శి పుల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోహీర్ : మండల పరిధిలోని చింతల్‌గట్టు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీటీసీ జి రాందాస్ ప్రారంభించారు. అనంతరం పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. సర్పంచ్ శాంతమ్మ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లన్న పాటిల్, ఇంచార్జి మండల పంచాయితీ అధికారి విజయ్‌కుమార్, పంచాయితీ కాయదర్శి ఖదీర్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

కంది : రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమం కంది మండల కేంద్రంలో గురువారం పి హెచ్ సి వ్యాద్యాధికారి ఉషారాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ లక్ష్మి,ఎంపిడిఓ విశ్వప్రసాద్, ఎంపిపి సరళ, వైస్ ఎంపిపి లక్ష్మణ్‌గౌడ్, సర్పంచు విమల వీరేశం, కార్యదర్శి విద్యాధర్, నందకిషోర్‌పాల్గొన్నారు.

ఝరాసంగం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జహీరాబాద్ సిడిసి చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, మండల వైద్యాధికారి రమ్య, కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పాటిల్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్,బి ఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు ఎజస్ బాబా, ఎంపీడీవో సుజాత, ఏపీడి జయదేవ్, ఏటీఎం బాలకృష్ణ, సిహెచ్‌ఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వైద్య సిబ్బంది రమేష్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు అనుమతి ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి


నవతెలంగాణ-మెదక్ టౌన్



మార్చి 1,2,3 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే అంగన్వాడి సమ్మెకు అనుమతి ఇవ్వాలని అంగన్వాడి యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, ఐసీడీఎస్ బి డబ్ల్యు ఓ బ్రహ్మాజీని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ, నర్సమ్మ మాట్లాడుతూ రాష్ట్రం లో 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారని, అందరూ బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళా ఉద్యోగులేనన్నారు. 47 సంవత్సరాలుగా పని చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, ఐసీడీఎస్‌ను రెగ్యులర్ చేయలేదన్నారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని పని భారం తగ్గించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న వారందరూ పాల్గొనాలని కోరారు.

3

నవతెలంగాణ



మెదక్

శుక్రవారం 20 జనవరి 2023











కంటి సమస్యలు లేని రాష్ట్రంగా మార్చడానికే కంటి వెలుగు

- ఆరోగ్యకర రాష్ట్రంగా మార్చడమే ముఖ్యమంత్రి లక్ష్యం
- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో కంటి సమస్యలతో ఎవరు కూడా బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామంలో చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి నిరుపేదలను ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పేద ప్రజలు కంటి వైద్యం చేయించుకునే స్థోమత లేని వారికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి వారికి ఉచితంగా కంటి అద్దాలను, మందులను అందజేసి వారి సమస్యలను కంటి వెలుగు ద్వార తీరుస్తున్నట్టు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఐసి మేనేజర్, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాశ్, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, దండుపల్లి సర్పంచ్ పంజా లక్ష్మి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, తూప్రాన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పంజా భిక్షపతి, బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, పర్కిబండ సర్పంచ్ పూల అర్జున్, రంగాయిపల్లి సర్పంచ్ నాగభూషణం, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేష్, సుధాకర్, ఆత్మాకమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, బండి నరేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ మహేందర్‌గౌడ్, నాగిరెడ్డిలతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తూప్రాన్‌లో..

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గురువారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి పర్యవేక్షించారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని గడ ప్రత్యేక అధికారి పర్యవేక్షించి ఎవరికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మోహన్, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌లతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఉత్సాహభరితంగా సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు

- సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కర్ణాటక నగరంలో సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు అత్యంత ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. దేశంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించి భవిషత్ కర్తవ్యాలను నిర్దేశించే దిశగా సాగుతున్నాయి. ఈ మహాసభలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం, గోపాలస్వామితో పాటు సంగారెడ్డి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, సిద్దిపేట జిల్లా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు చంద్రారెడ్డి, మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బసవరాజు, సంగారెడ్డి జిల్లా అ ంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు మంగ మహాసభల్లో పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ: చుక్క రాములు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తెలిపారు. బెంగుళూరులో జరుగుతున్న సీఐటీయూ అల్ ఇండియా మహాసభల్లో ప్రతినిధిగా పాల్గొన్న ఆయన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మిక వర్గం జయప్రదం చేయాలని ఆర్. సింధు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ చుక్క రాములు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కార్మిక వర్గంతో పాటు రైతులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏనిమిది ఏళ్ల పాలనలో కార్మిక చట్టాలన్నీ కాలరాయ బడ్డాయన్నారు. ఏన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కుల్ని హరిస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం మెడలు వంచే పద్ధతిలో ఢిల్లీ కార్యక్రమం జరగబోతుందన్నారు.

నర్సాపూర్‌లో భక్తిశ్రద్ధలతో చండీయాగం

- పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-నర్సాపూర్: పట్టణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన శ్రీ శీతల మాత నల్ల పోచమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవం గురువారం ముగిశాయి. శ్రీ శీతల మాత నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు చండీయాగం పూర్ణాహుతి ఘనంగా నిర్వహించగా సాయంత్రం అమ్మవారికి బోనాల ఊరేగింపును నిర్వహించారు. మహిళలు ఓడిబియ్యాన్ని అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ నల్ల పోచమ్మ శీతల మాతను ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అన్నదానం చేశారు. ఆలయ పురోహితులు హరికృష్ణ శర్మ, హరిప్రసాద్ శర్మ బృందం, పిఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ , జెడ్పీటీసీ బాబ్యా నాయక్ జిల్లా కోఆప్షన్ సభ్యులు మనసూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగచంద్రశేఖర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మ్యోహన్ రెడ్డి, సత్యం గౌడ్ నిర్వాహక కమిటీ సభ్యులు హనుమంతు, వెంకటరమణారావు, చాటి జగదీష్, దండు దశరథ, ఆశనుల శ్రీశైలం యాదవ్, ఎల్లపురం శ్రీనివాస్, ఎద్దు మలేష్ యాదవ్, చింతకుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనే లక్ష్యం





నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలోని 18వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంబగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నయనానందకరంగా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, మనం తినే రసాయన ఎరువులతో కూడుకున్న ఆహార పదార్థాల వల్ల కంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్న దృక్పధంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందత్వ రహిత తెలంగాణకు బాటలు వేయాలని రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంటి పరీక్ష చేయుంచుకొని అద్దాలు తీసుకున్నారు. మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్ మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడుతున్న వృద్దులకు ఇదొక చక్కని అవకాశమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి లలిత, అకిరెడ్డి కృష్ణ రెడ్డి, జయరాజ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఆర్కే శ్రీనివాస్, విశ్వం, సమియొద్దీన్, భీమిలి కిషోర్ కుమార్, కో ఆప్షన్ మెంబెర్స్ సయ్యద్ ఉమర్, పాలిన్ రత్న కిరణ్ నాయకులు రాగి అశోక్, కొర్వి రాములు, శ్రీధర్ యాదవ్, అరవింద్ గౌడ్, మధుసూదన్ రావు, దుర్గాప్రసాద్, ప్రవీణ్ గౌడ్, బొద్దుల. కృష్ణ, అంజాద్ ,మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి : కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లి, జాజితాండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇతర దేశాల వారు స్పూర్తిగా తీసుకొని తమ ప్రాంతాల్లో కూడా కంటి వెలుగును ప్రారంభిస్తామనడం గొప్ప విషయమన్నారు. కంటి చూపు కోసం నిరుపేదలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక కంటి చూపును కోల్పోతున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం 100 రోజులు ఉంటుందన్నారు. గురువారం కౌడిపల్లి, జాజితాండాలో ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు శిబిరాలను మెదక్ జిల్లా కలెక్టర్ హరీష్ కుమార్ తనిఖీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించి పనులను నాణ్యతగా చేయకుంటే చర్యలు తప్పవని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నిర్మాణం పనులు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు.ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత, ఎంపీటీసీలు మంజుల, సర్పంచ్ ల పురం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్, డిఎంహెచ్ ఓ చందు నాయక్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ విజయనిర్మల, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కమలాద్రి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామా గౌడ్, అమర్ సింగ్, శివాంజనేయులు, పి హెచ్ సి డాక్టర్ శ్రీకాంత్, సర్పంచులు రమేష్, ఎల్లం, సంజీవ్, వైద్య సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్ : కంటి వెలుగు కార్యక్రమం ప్రజలందరికి వరంలాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.హరీష్ ప్రజలకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండలం తిర్మలాపూర్ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి, ఏర్పాట్లను, కంటి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేయాలని సూచించారు. 8 సభ్యులతో కూడిన 40 వైద్య బృందాలు జిల్లాలోని 469 గ్రామ పంచాయతీలు 75 మునిసిపల్ వార్డుల లోని 4, జూన్ 28 వరకు 544 శిబిరాలు ఏర్పాటు చేసి 4,72,802 మందికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రేగోడు : కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్వేత అన్నారు. గురువారం రేగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా కంటి సమస్య ఉంటే ఉచిత కంటి వెలుగు శిబిరానికి హాజరై చూయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సిద్దప్ప, ఎంపీపీ సరోజన సాయిలు, తహసీల్దార్ లక్ష్మణ్, ఎస్సై సత్యనారాయణ, సర్పంచ్ నర్సింలు, ఎంపిటిసి నరసింహులు, బీ ఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం గ్రామ అధ్యక్షులు కృష్ణమూర్తి యాదవ్, ఆశ వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్న శంకరంపేట : తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి మనిషికి ముఖ్యమైన అవయవాలు కండ్లు అని, వాటిని సంరక్షించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టిందని కొనియాడారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు పరీక్షా కేంద్రాలకు వచ్చి యువకులు సైతం పరీక్షలు చేసుకోవాలని ఎమ్మెల్సీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ రాజిరెడ్డి, కంటి వెలుగు ప్రత్యేక అధికారి విజయ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ జీవన్. ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, సాన సత్యనారాయణ, శ్రీమాన్ రెడ్డి, ఎంపీడీవో, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన జెడ్పీటీసీ

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం సూరారం గ్రామంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మితో కలిసి జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజు ప్రారంభించారు. రైతు బంధు అధ్యక్షులు లక్ష్మారెడ్డి గ్రామ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, ఎంపీటీసీ అనురాధ నాగరాజు, ఉపసర్పంచ్, గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ డైరెక్టర్ లక్ష్మణ్, వైద్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2, కార్యక్రమం గురువారం మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, డాక్టర్ హరిప్రియ, గ్రామ కార్యదర్శి మహమ్మద్ హరీఫ్ హుస్సేన్, పీహెచ్ఎన్ఓ సత్యమ్మ, సర్పంచ్ లద్ద ప్రీతి రాజగోపాల్, ఉప సర్పంచ్ రాజం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలి ఘనపూర్ : గ్రామాలలో గిరిజన తండాలకు విజన్ సంస్థ మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ తారాబాయి జమ్లానాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కోచ్చెరువు తండా గ్రామపంచాయతీ వద్ద విజన్ సంస్థ, మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిబిరంలో విజన్ సంస్థ కోఆర్డినేటర్ రాజు, నవనీత, గ్రామ కార్యదర్శి కవిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, పాపన్నపేట ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డిలు కోరారు. గురువారం ఎంపీపీ చందనా ప్రశాంత్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించగా, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ కంటి పరీక్షలు చేసుకొని కంటి సమస్యలను అధిగమించాలని సూచించారు. ప్రజలెవరు కంటి సమస్యలతో బాధపడొద్దు అన్న ఉద్దేశంతో గ్రామ గ్రామాన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీఈవో లక్ష్మీకాంత రెడ్డి, వార్డు సభ్యులు వైద్యఅధికారి హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్ : మండలంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ స్వప్న స్థానిక సర్పంచ్‌లు గోపాల్, అబేదబి, డాక్టర్ లు శాలిని, కృతికలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వప్న మాట్లాడుతూ కంటివెలుగును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భారతి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ యూసుఫ్, అధికారులు సుగునకర్, వసంత పాల్గొన్నారు.

ఆపరేషన్ నమోదు టేబుల్‌ను ఏర్పాటు చేసుకోవాలి

అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్

కండ్లకు ఆపరేషన్ నమోదు టేబుల్‌ను ఏర్పాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. గురువారం మండలంలోని చల్లపల్లిలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించిన తరువాత అవసరమైన వారికి ఆపరేషన్ నిమిత్తం రేపర్ చేయడానికి సంబంధించిన కౌంటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని డాక్టర్ కృతికకు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట సర్పంచ్ గోపాల్, ఎంపీడీఓ భారతి, సూపరింటెండెంట్ విష్ణువర్ధన్,ఆరోగ్య సిబ్బంది సుగుణకర్ ఉన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు మన్నెవార్ జలాల్పూర్ గ్రామంలో గురువారం ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్, వెల్దుర్తిలో స్థానిక సర్పంచ్ అమూత భాగ్యలక్ష్మి ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డులను తీసుకొని రావా లని సూచించారు. కంటివెలుగు గ్రామీణ ప్రాంతాల వారికి ఒక వరం లాంటిదని డాక్టర్ శిరీష అన్నారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నవారికి హైదరాబాదులోని సరోజినీ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు.





















నవతెలంగాణ-కొల్చారం



కంటి వెలుగు పథకం దేశంలోనే చారిత్రాత్మకమని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌లు అన్నారు. గురు వారం కొల్చారం మండలం తుక్కాపూర్, సీతారాం తండా ల్లో ఎంపీడీవో గణేష్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల, జెడ్పిటిసి మేఘమాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్చారం, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ నాయక్, హర్షిత, తహసీల్దార్ చంద్రశేఖర్, జిల్లా ఇంచార్జ్ పంచాయతీ అధికారి రాజేంద్రప్రసాద్, జిల్లా సంక్షేమ యువజన అధికారి నాగరాజు, మండల పంచాయితీ అధికారి కృష్ణవేణి, సర్పంచ్‌లు మాధవి శ్రీశైలం, మలావత్ శ్రీనివాస్, ఆత్మకమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు విశ్వపతి, సిహెచ్ఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు స్వాతి ప్రియ, సదాశివ, వైద్య సిబ్బంది సంగీత తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంపీ

నవతెలంగాణ-తొగుట



ఆపద వచ్చిందంటే తానున్నానని మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అండగా నిలిస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కంకనాల నర్సింలు, సర్పంచ్ పాత్కుల లీలాదేవి వెంకటేశంలతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి నర్సింగరావు, ఉప సర్పంచ్ బండకాడి గణేష్ గౌడ్, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగళ్ల పర్శరాములు,సుతారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకు కాండం తొలుచు తెగులు

- సీపీఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్

నవతెలంగాణ-అక్కన్నపేట



ఆదిలోనే అన్నదాతకు ఎదురు దెబ్బ తగులుతోందని, వాతావరణ పరిస్థితుల వల్ల గత పది రోజులుగా కాండం తొలుచు పురుగు, రెక్కల పురుగులు వరి పంటకు సోకడం వల్ల రైతులు నష్టపోతున్నారని సీపీఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ గురువారం తెలిపారు. ఈ వరి పొలాలని వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. దీనివల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి పొలాలను సందర్శించి రైతులకు, సూచనలు ఇవ్వాలని అన్నారు. తెగులు సోకిన పొలాలకు ఎక్కువ ఫర్టిలైజర్ వాడుతున్నారని అలా చేయడం ద్వారా మరింత నష్టం వాటిల్లుతుందన్నారు.

మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



మహిళా సంఘాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి జీవనోపాధి మిషన్ ద్వారా మండల జాగృతి సమైక్యకు రూ.11, 60,000లతో కొనుగోలు చేసిన ట్రాక్టర్ డోజర్‌ను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి గురువారం మండల సమైక్య సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలను, మండల సమైక్యను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రైతులు, ప్రజలకు ఏవైనా పనులు ఉంటే మండల సమైక్య ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ట్రాక్టర్ డోజర్ మార్కెట్ ధర కంటే తక్కువకు సేవలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, సర్పంచులు ఎంపీటీసీలు ఏపీఎం బిక్షపతి, సీసీలు మహేందర్, ప్రేమలత, సిద్ది మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సర్వం సిద్ధం

- హాజరుకానున్న మంత్రి, ఎమ్మెల్సీ
- 1500మంది విద్యార్థుల హాజరు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సరస్వతి విద్యాపీఠం తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి విద్యారణ్య ఆవాస విద్యాలయంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు సరస్వతి విద్యాపీఠం ముఖ్యులు తెలిపారు. తడకపల్లి విద్యారణ్య ఆవాస విద్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యాపీఠం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలలో భాగంగా ఈ సారి సిద్దిపేటలో విద్యారణ్య ఆవాస విద్యాలయంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి సరస్వతి విద్యాపీఠానికి సంబంధించిన విద్యాలయాల నుంచి సుమారు 1500 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక మంత్రితో చర్చించి సిద్దిపేటలోని టీటీసీ భవన్ పొన్నాలలోని తెలంగాణ భవన్ పట్టణంలోని విపంచి కళానిలయంలో విద్యార్థులు ఉండడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ నెల 20, 21, 22 తేదీలలో తడకపల్లి ఆవాస విద్యాలయంలోనే కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్యారం, చెస్, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, టెన్నికాయిట్, యోగ సన్ వంటి పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. వ్యక్తిగత పోటీలలో భాగంగా పరుగు పందాలు, రిలే పరుగు, జావలిన్ త్రో, షాట్ పుట్, డిస్కస్, హామర్, లాంగ్ జంప్, హై జంప్, ట్రిబుల్ జంప్ వంటి క్రీడలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల ప్రారంభానికి స్థానిక మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్సీ కూర రగోతంరెడ్డి, జడ్పీ చైర్మన్ రోజా శర్మ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. క్రీడలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సరస్వతి విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు తడకమడ్ల ఈశ్వరయ్య ఇతరులు కొమురవెల్లి శేఖరం, కాటం రవీందర్, ఉప్పల భూపతి, వీరారెడ్డి, వైకుంఠం, లింగమూర్తి, నారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ పంటలో పూల గుత్తులను తొలగించాలి


నవతెలంగాణ-మర్కుక్



సాధారణంగా ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన 14 నుంచి 18 నెలల్లో పూతకు వస్తా యని, ఒకే మొక్కపై ఆడ, మగ పుష్పాలు పూస్తాయి. తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే, వచ్చే పూలను తీసివేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన రైతు జీవన్ రెడ్డి ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను (అబీలేషన్) తీయుటపై మండల వ్యవసాధికారి డా.టి.నాగేందర్ రెడ్డితో కలసి రైతుల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దశలో వచ్చే పూలను తీసి వేయాలని, ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. సంప్రదాయం నూనె గింజల కన్నా ఆయిల్ పామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రేట్లు అధికంగా ఉంటుందన్నారు. మొక్కలు నాటిన తరువాత 4వ సంవత్సరం నుంచి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతరంగా దిగుబడీ తో ఆదాయం పొందవచ్చున్నారు. ఆయిల్ పామ్ సాగులో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుకి డ్రిప్ 90 శాతం, మొక్కలను రాయితీ లను ప్రభుత్వం అందజేస్తుందని, రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆయిల్ పామ్‌లో అంతర పంటలుగా వరి, చెరుకు, పండ్ల తోటలు తప్ప అన్ని పంటలు వేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి రజిని కాంత్, విష్ణు, రైతులు తదితరున్నారు

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మిరుదొడ్డి



కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్బర్‌పేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. అక్బర్ పేట ఏఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలానికి చెందిన రాథోడ్ బాలకృష్ణ (25) నెలన్నర క్రితం అక్బర్ పేట్‌కు చెందిన లక్ష్మణ్ కూతురు సోనితో వివాహం జరిగింది. వివాహం అయినప్పటి నుంచి అత్తగారి ఇంటిలోనే ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి లోకల్ వెంచర్‌లో చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడని ఏఎస్సై రవీందర్ తెలిపారు. మృతుని తల్లి రాథోడ్ అంజమ్మ ఫిర్యాదు మేరకు ఏఎస్సై రవీందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రెగ్యులర్ తహసీల్దార్‌ను ఇవ్వండి సారూ..

- కలెక్టర్‌కు మర్కుక్ ప్రజాప్రతినిధుల విన్నపం

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండలానికి రెగ్యులర్ తహశీల్దార్‌ను, సర్వేయర్‌ను నియమించాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీ టీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డిలు కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కోరారు. అంగడికిష్టాపూర్ లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడానికి వచ్చిన కలెక్టర్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. సీఎం మండలంలో రెగ్యులర్ తహశీల్దారు లేకపోవడం, డిప్యూటీ తహశీల్దార్లకు అడిషనల్ ఫుల్ చార్జి ఇచ్చి రిజిస్ట్రేషన్లు చేయటం వలన తప్పిదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పది రోజుల్లో రెగ్యులర్ తహశీల్దారు,సర్వేయర్‌ను నియమిస్తామని హామీనిచ్చారు. జిల్లాలో 23 మంది సర్వేయర్లు ఉండగా 16 మంది సెలవుల్లో ఉన్నారని,ప్రస్తుతం 07 మంది సర్వేయర్లు మాత్రమే విధులలో ఉన్నారన్నారు. త్వరలోనే కొత్త వారిని నియమిస్తామన్నారు.

కంటి వెలుగు మహత్తర కార్యక్రమం

- కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-మర్కుక్



కంటి వెలుగు కార్యక్రమం మహత్తర కార్యక్రమమని, పట్టణాలకు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకునే స్తోమత లేని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సువర్ణావకాశమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎంపీపీ మర్కుక్ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి , బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణని రెడ్డితో కలిసి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కంటి పరీక్షలు నిర్వహణకు ఏర్పాటు చేసిన ఐదు టేబుళ్లలో కంటి పరీక్షల తీరును పరిశీలించి కంటి పరీక్షల కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. అవసరమైన వారికి రీడింగ్ గ్లాస్‌లను వెంటనే అందించాలన్నారు. నిబంధనల మేరకు నాణ్యత ఏర్పాట్లను పరిశీలించాలని క్వాలిటి కంట్రోల్ అబ్జర్వర్ డా. రాకేష్‌ను ఆదేశించారు. ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ స్పెషల్ ఆఫీసర్ ముత్యంరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.కాశీనాథ్, కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు డాక్టం.శ్రీదేవి,



వైద్యాధికారులు శ్రీనివాస్, శశిశ్రీ, ఆశాజ్యోతి, డివిజన్ అప్తామాలిస్ట్ తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్, తహశీల్దారు భాగ్యరేఖ, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో రాజలింగం, ఆర్ఐ బాలకృష్ణ, ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నీలిమ, ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, గణేష్ పల్లి సర్పంచ్ మంజుల శీరాములు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు ఎం.బాల్ రెడ్డి, నాయకులు అంజనేయులు, కుమ్మరి కనకయ్య, సుదర్శన్, రాముగౌడ్, నాగరాజు, వెంకటేష్, తిరుపతి, విజయ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి 'నవతెలంగాణ'

- పద్మనాభునిపల్లిలో నవతెలంగాణ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో నవతెలంగాణ తెలుగు దినపత్రిక ముందంజలో ఉందని పద్మనాభుని పల్లి గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు,మాజీ సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ స్వామి చరణ్, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రుద్రారం లింగం అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం 'నవతెలంగాణ 2023' క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అను నిత్యం ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా 'నవతెలంగాణ' పత్రిక పని చేస్తుందన్నారు. విభిన్న కథనాలను ప్రచురిస్తూ ప్రజల్లో తనకంటూ ఓ ముద్రణను ఈ పత్రిక వేసుకుందన్నారు. సరి కొత్త కోణంలో ప్రజా సమస్యలన్నీ అద్దంపట్టేలా చూపడానికి కృషి చేస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ భాస్కర్ రెడ్డి, వార్డ్ మెంబర్ విజయభాస్కర్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు బొమ్మ స్వామి,కండ్లకొయ్య యాదగిరి, కండ్లకొయ్య శేఖర్, మండల బాలయ్య, గుండెల్లి రాజయ్య , వేముల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పంచాయతీలకు రూ.2.35 కోట్ల నిధులు మంజూరు



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు రూ.2.35 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పీటీసీ పంగ మల్లేశం, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, ఆత్మకమిటి చైర్మన్ ఊడెం కృష్ణ రెడ్డి రైతుబందు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు మండలం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే పట్టుకొమ్మలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పల్లెల్లో పారిశుధ్య రంగంలో ఒక విప్లవ వచ్చిందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్ సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, భారస సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివారణకు కంటివెలుగు

- ఆర్డీవో విజయేందర్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



వివిధ దృష్టిలోపాల నివారణకే బీఆర్ఎస్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఆర్డీవో విజయేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పీటీసీ పంగ మల్లేశం, ఆత్మకమిటి చైర్మన్ ఊడేం కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, రైతుబందు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు వారికి నాణ్యమైన చికిత్స అందిస్తూనే క్యాంపులోనే మందులు పంపిణీ చేస్తున్నమన్నారు. ప్రభుత్వం ఒక మంచి సంకల్పంతో చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణా ప్రభుత్వం అన్ని రకాల వ్యాధులకు చికిత్సను అందుబాటులోకి తెస్తూనే వారి సంక్షేమం కోసం కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావులకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మచ్చేంద్ర, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి,, దయాకర్, సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మెడికల్ ఆఫీసర్లు ప్రణయ్ రాజు, జయప్రద, క్రిష్ణ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్. బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, వార్డు సభ్యులు మహిళలు హస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 16 వార్డు పాత గ్లోబల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి వార్డు కౌన్సిలర్ దేవుని లలితతో కలిసి గురువారం ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, క్యాంపు ఇన్చార్జి జి.భార్గవి, సూపర్వైజర్ శోభారాణి,ఏఎన్ఎం లు,ఆశాలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి







నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. కంటి వెలుగు ప్రారంభంలో భాగంగా గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో కార్యక్రమాన్ని ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకుని అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటికి సంబంధించి సమస్యలు ఉంటే ప్రభుత్వం ఆధ్వర్యంలో వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కంటి వెలుగు ప్రారంభం తర్వాత సిద్దిపేట అర్బన్ మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఓఎస్డి బాలరాజ్ ,ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఏపీవో శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సంతోష్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్, ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల్ రంగం, త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమంలో సుమారు 20 రోజుల పాటు అందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షల కేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షల నిర్వహణకు ఏర్పాటుచేసిన యంత్ర పరికరాలను, వసతులను పరిశీలించి ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కడగండ్ల కవిత,సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎఎంసీ చైర్మన్ రాజయ్య, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ రాము, వైద్యాధికారి వినోద్ బాబ్జీ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, ఎఎంసీ డైరెక్టర్ దీటీ రాజు,అయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ భూక్య మంగా శ్రీనివాస్, రామవరం గ్రామంలో వనపర్తి స్వప్న గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మండల ప్రత్యేక అధికారి సీతారాం, ఎంపీడీవో కొప్పుల సత్యపాల్ రెడ్డి, ఎంపీఓ కవి కుమార్, సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు కందుల రామ్ రెడ్డి, వైద్యాధికారులు రమ్య, వినీత, వినోద్ రెడ్డి, ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్, ఇంద్రప్రియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంటివెలుగును ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎంపీపీ గంగాధరి సంధ్య ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిదదన్నారు. ప్రభుత్వం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక స్థానిక జెడ్పిటీసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, సభ్యులు సయ్యద్ రహీమోదీన్, సర్పంచ్ ముత్యంగారి యాదగిరి, సూరంపల్లి శ్యామల కుమార్, ఎంపీటీసీ ఆది వనిత, తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, వార్డు సభ్యులు, మా శెట్టి నరేష్ గుప్తా, దాసరికనకయ్య, ఆది సునీత బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, తాజా మాజీ సర్పంచి ఆది వేణుగోపాల్ ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీ ఓ గఫూర్ , డాక్టర్ భతుల నాగరాజు, ఫార్మసిస్ట్ ప్రభాకర్, సూపర్వైజర్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మెరుగు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి, ఆకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఎమ్మెల్యే ఎం.రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్‌లు గురువారం ప్రారంభించారు. కంటి సమస్యల నివారణకు కంటి వెలుగు దోహదపడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వారి వెంట ఎంపీపీ కొత్త పుష్పలత, జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి, సర్పంచ్‌లు దుంపటి లక్ష్మి పోశాద్రి, కాస నాగభూషణం, ఎంపీటీసీలు చిర్ర లావణ్య యాదగిరి, పోలబోయిన లక్ష్మి నారా గౌడ్, ఎంపీడీవో భాస్కర శర్మ, ఉప సర్పంచ్‌లు, పంచాయతి సెక్రటరీలు, మెడికల్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది, ఆశాలు, పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి, సర్పంచ్ షేర్ల రచన కైలాష్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో కంటి వెలుగు ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు. ప్రతి ఒక్కరు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీ కోరారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ కైలాష్, దుబ్బాక ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, ఎంపీటీసీ మంగళగిరి అంజమ్మ, ఎంపీడీవో భాస్కర శర్మ ఎంపీఓ నరేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ, వైద్య సిబ్బంది ఆశాలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

అంధత్వ నివారనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం నంగునూరు మండలం ఖానాపూర్, అంక్షాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు -2 వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలంలో 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు వైద్య శిబిరాలను జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకి దేవి, వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ అజీముద్దీన్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ఐలేని సత్తెవ్వ ఎంపీడీవో వేణుగోపాల్, సోసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









కరాటేతో ఆత్మ రక్షణ, క్రమశిక్షణ అలవడుతుంది



నవతెలంగాణ-మెదక్ టౌన్

కరాటేతో ఆత్మ రక్షణ, క్రమశిక్షణ అలవడుతుందని హీరో సుమన్ అన్నారు. కరాటే శిక్షణ పొందిన విద్యార్థినిలకు హీరో సుమన్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో బ్లాక్ బెల్ట్ ప్రధానోత్సవం జరిగిందని రెస్క్యూ పింక్ జేమ్స్ తెలిపారు. వీరిలో అత్యుత్తమ ప్రతిమ గాంచిన 15మంది విద్యార్థులకు హీరో సుమన్ బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్, మెడల్ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంబగా హీరో సుమన్ మాట్లాడుతూ రాష్ట, జాతీయ స్థాయిలో అమ్మాయిలకు కరాటే శిక్షణ అత్యావసరమన్నారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ పింక్ మెదక్ జిల్లా కో ఆర్డి నేటర్ అరుణ కుమారి, స్వప్న, అనిత, కరాటే మాస్టర్ గాజుల మ హేశ్ కుమార్, స్వప్నలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు వైరింగ్‌లో ఉచిత శిక్షణ

ఏపీఎం పెంటాగౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాది శిక్షణ ద్వార గ్రామీణ నిరుద్యోగ యువతకు నెల రోజుల పాటు ఉచితంగా హౌజ్ వైరింగ్‌లో శిక్ష ఇవ్వ నున్నట్టు మనోహరాబాద్ మండల ఐకెపి ఏసీఎం పెంటాగౌడ్ తెలిపారు. గురువారం పెంటాగౌడ్ మాట్లాడుతూ సంగారెడ్డిలో నిర్వహించే ఉచిత శిక్షన కార్యక్రమానికి మెదక్. సంగారెడ్డి జిల్లాలకు చెందిన 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, వారికి ఉచిత భోజన వసతితో పాటు ఉచితంగా యూనిఫాంను కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికేట్, టూల్ కిట్‌ను కూడా ఎస్‌బిఆర్ఎస్ఈటీఐ డైరెక్టర్ వంగా దుర్గప్రసాద్ ఇవ్వనున్నారని తెలిపారు. శిక్షణ పొందాలనుకునే యువకులు రేషన్ కార్డు జిరాక్స్, ఆదార్ కార్డ్ జిరాక్స్, పదవ తరగతి చదివిన వారు కాని, చదవని వారు కూడా అర్హులని, నాలుగు పాస్ ఫోటో లు, బ్యాంక్ అకౌంట్ వివరాలతో ఈ నెల 27 నుంచి హజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9704446956, 9490129839 నంబర్‌లను సంప్రదించాలని ఏపీఎం పెంటాగౌడ్ పేర్కొన్నారు.

దళిత బంధు జనాభా దామాషా ప్రకారం ఇవ్వాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవ్



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండలం కేంద్రంలో దండోరా మహా ధర్నా కరపత్రాన్ని గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవ్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 3న కలెక్టరేట్ వద్ద ధర్నా, ఫిబ్రవరి 14వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సీఎం కేసీఆర్ తలపెట్టిన దళిత బంధును అర్హులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజాప్రతినిధులకు ప్రమేయం ఉండకూడదన్నారు. ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు పుర్ర మహేష్ జగ్గంపేట దావీద్, ముత్యముల పద్మయ్య, రమేష్, సామేల్ నిరుడి కుమార్, నిరుడి బాగయ్య, శేఖర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్/మెదక్ రూరల్

కౌడిపల్లి సమీపంలో నాగసాన్ పల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో హవేలి ఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద మల్లేష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గురువారం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని మంద మల్లేష్ భార్య సంతోషను వారి పిల్లలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ కార్యకర్త మంద మల్లేశ్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మెదక్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం.లావణ్య రెడ్డి, జెడ్పీటీసీ సిహెచ్.సుజాత శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, గాజిరెడ్డిపల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నరేందర్ రెడ్డి, నాయకులు రామచంద్ర రెడ్డి, భూమయ్య, శ్రీనివాస్, దాస్, పోచయ్య తదితరులు ఉన్నారు.

బీసీ రత్న అవార్డులు జగదేవపూర్‌కు రావడం హర్షణీయం

- ఎంపీపీ బాలేశం గౌడ్, రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేష్

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలానికి బీసీ రత్న అవార్డ్ రావడం హర్షణీయమని, దీంతో మండలానికి మంచి గుర్తింపు వచ్చిందని స్థానిక ఎంపీపీ మెరుగు బాలేశంగౌడ్, జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్‌లు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన జగదేవపూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు, మండల ముదిరాజ్ సంఘం ముఖ్య సలహాదారుడు రిపోర్టర్ బలరాం ముదిరాజ్‌లు రాష్ట్ర బీసీ రత్న అవార్డులు పొందారు. ఈ సందర్భంగా గురువారం రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేష్ ఆధ్వర్యంలో జగదేవపూర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట బీసీ రత్న అవార్డు గ్రహీతలకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలో ఏబీసీడీలో ఉన్న వర్గాలందరూ ఐక్యమత్యంతో ఉన్నట్లయితే భవిష్యత్తులో రాజకీయాల్లో కూడా రాణించవచ్చన్నారు. బీసీలకు ఎలాంటి సమస్య వచ్చినా అందరం కలిసి ఐక్యమత్యంతో పోరాడి సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు రాచకొండ యాదగిరి, ఎడపల్లి



వెంకటయ్య, జూపల్లి రాజశేఖర్, వడ్లకొండ శ్రీనివాస్, రజక సంఘం నాయకులు రాచకొండ శ్రీను, రాచమల్ల నర్సింలు, రాచమల్ల పాండు బిజీవెంకటాపూర్ నరేష్ రాగుల చిన్నరాజు బాలకృష్ణ సాయి పాల్గొన్నారు.

నేషనల్ యూనిటీ అవార్డు అందుకున్న న్యాయవాది లక్ష్మణ్ కుమార్

నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి అందిస్తున్న నేషనల్ యూనిటీ అవార్డు 2023 అవార్డుకు మెదక్ పట్టణానికి చెందిన న్యాయవాది జి. లక్ష్మణ్ కుమార్ ఎంపికయ్యారు. గురువారం నగరంలోని బొగ్గులకుంట ఆంధ్ర సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా నేషనల్ యూనిటీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఇంటలెక్చువల్ ఫోరమ్ అధ్యక్షుడు డా. ఎం. రాజనారాయణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాదిగా మెదక్ జిల్లా ప్రజల గుర్తింపు పొందిన లక్ష్మణ్ కుమార్ వృత్తిపరమైన సేవలతో పాటు సామాజికంగానూ చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారన్నారు. అవార్డు గ్రహీత అడ్వకేట్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ అవార్డు వచ్చేలా ప్రోత్స హించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్

జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటును మించినది లేదన్నారు. భారత ఎన్నికల కమీషన్ ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నదన్నారు. గురువారం తన ఛాంబర్ లో 13 వ జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళికపై స్వీప్ నోడల్ అధికారి, వివిధ కళాశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఓటరు దినోత్సవంలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాసం, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలన్నారు. ఈ నెల 25న జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఉదయం 9 .30 గంటలకు ప్ల కార్డులు, స్లోగన్ లతో ర్యాలీలు విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9. 30 గంటలకు పాత బస్టాండ్ నుండి ప్రధాన పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహింపబడుతుందని, ఇందులో విద్యార్థిని విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, బ్లాక్ స్థాయి అధికారులు, ప్రజలు అధిక పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి రాజి రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, ఈడిఎమ్ సందీప్, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, కలెక్టరేట్ ఏ.ఓ. యూనుస్, పర్యవేక్షకులు శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి బువ్వ పెట్టే స్థాయిలో తెలంగాణ



జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు

దేశానికి బువ్వ పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం ఉందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మండల కేంద్రంతో పాటు లద్నూర్ గ్రామంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం మద్దూరు మండల కేంద్రంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు భారతదేశ వ్యాప్తంగా ప్రజలకు అందించేందుకు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. పేద ప్రజలను కంటి వెలుగు కార్యక్రమంతో ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆయన తెలిపారు. రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర అభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మద్దూరు, దూల్మిట్ట టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, రేబర్తి పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, సర్పంచులు జీడి కంటి సుదర్శన్, ఉట్ల రవీందర్ రెడ్డి, దోమ బాలమణి బాలకృష్ణ, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, బొప్ప కనకమ్మ ఉప సర్పంచులు ఎండి ఆరిఫ్ , బెడద కుమారస్వామి, బి ఆర్ ఎస్ నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్, డాక్టర్లు రజిత, సదాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి ఆయా పార్టీల శ్రేణులు..?

- కార్యకర్తలను నాయకులు విస్మరించడమే ప్రధాన కారణమని ఆరోపణలు

నవతెలంగాణ-బెజ్జంకి

కార్యకర్తలను నియోజకవర్గం, మండల ప్రధాన నాయకులు విస్మరించడం వల్లే మండలంలోని పలువురు కాంగ్రెస్, బీఎస్పీ శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తున్నట్టు ఆరోపణలు వినుపిస్తున్నాయి. గతంలో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ సారథ్యంలో నియోజకవర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతను చాటింది. అనుహ్యా పరిణామాల దృష్ట్యా మానకోండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ ఎన్నికవడంతో కాంగ్రెస్ పార్టీ దినదినం తన నైరాస్యస్థితిని ఎదుర్కొంటు వస్తోంది. రెండు దఫాలుగా రసమయి బాలకిషన్ ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం..కాంగ్రెస్ పార్టీ నుండి ఆరేపల్లి మోహన్ వైదోలిగి అధికార పార్టీలో చేరడం వంటి మార్పుల దృష్ట్యా నాటి నుంచి నేటి వరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతను నిలుపుకోవడంలో విఫలమవుతూనే ఉంది. అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరువల్ల అయా పార్టీల కార్యకర్తలకు తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన నాయకులు కనీసం చొరవ చూపకుండా వ్యవహరించడమే ప్రధాన కారణమని పలువురు కాంగ్రెస్ శ్రేణులు అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరువల్ల అసహనానికి గురవుతూ బీఆర్ఎస్ పార్టీలోకి వెళు న్నట్టు పలువురు శ్రేణులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మానకోండూర్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని లేనిపక్షంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ భంగపాటు తప్పదని సూచించారు. బీఎస్పీ నాయకుల తీరువల్ల మండలంలోని పలువురు శ్రేణులు ఆసహానికి లోనవుతూ అధికార పార్టీలో చెరేందుకు సిద్దమవుతున్నారని సమాచారం.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన శివోళ్ల ఎల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండల అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 4వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్ ముదిరాజ్, చెక్కల నర్సింలు, మల్లేశ్,నర్సింలు, శ్రీను ,మల్లయ్య, నర్సయ్య,కొట్టాల మహేష్ బాలకిషన్, తదితరులున్నారు.

కూడవెల్లి ఈవో పై మెదక్ ఎంపీ ఆగ్రహం



నవతెలంగాణ-దుబ్బాక

కూడవెల్లి రామలింగేశ్వర దేవస్థానంలో ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న మాఘమాస జాతరకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు తీవ్ర జాప్యం వహిస్తున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆలయ ఈఓ విశ్వనాథ శర్మ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కూడవెల్లి క్షేత్రానికి వచ్చిన ఎంపీ ప్రభాకర్‌రెడ్డి జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయాలకు రంగులు, విద్యుత్ అలంకరణ,క్యూ లైన్లు, మహిళలకు ప్రత్యేక స్నానపు గదులు వంటి ఏర్పాట్లు ఇంకా పూర్తి చేయకపోవడం పట్ల తీవ్ర అసహనానికి గురైన ఎంపీ ఆలయ ఈవో పై సీరియస్ అయ్యారు.రేపటి లోగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి కావాలని ఈవో విశ్వనాథ శర్మను ఆదేశించారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి మద్దుల ఆర్థిక సాయం



నవతెలంగాణ-దుబ్బాక

ఇటీవల మృతి చెందిన దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డుకు చెందిన సోమగల్ల పర్శరాములు కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎంఎన్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మద్దుల నాగేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు టస్ట్ సభ్యులు మహేష్ తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.5 వేలు బుధవారం అందజేశామన్నారు. ఎమ్ఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులు మహేందర్,శశి కుమార్,అశోక్,స్వామి ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ బాలేశం గౌడ్, సర్పంచ్ రవికంటి చంద్రశేఖర్ లావణ్య మల్లేశం అన్నారు. గురువారం జగదేవపూర్ మండలంలోని ఇటిక్యాల, అనంతసాగర్ గ్రామాల్లో సర్పంచ్ లు చంద్రశేఖర్, లావణ్య మల్లేశం ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బాలేష్ గౌడ్ మండల ప్రత్యేక అధికారి సరోజిని, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి వెలుగు వైద్య పరీక్షలు అనంతరం అవసరమైన వారికి ఆపరేషన్లు మందులు కంటి అద్దాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. పీర్లపల్లి సర్పంచ్ యాదవ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ కవితా శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శిలు విక్రం, సత్యం, ఉపసర్పంచ్ కనకమ్మ పోచయ్య పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటనర్సు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నాయకులు గ్రామ ప్రజలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొగిలి పురుగుతో వరి పంటకు నష్టం



నవతెలంగాణ-నంగునూరు

మొగిలి పురుగుతో వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉన్నందున సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి సాయివర్మ తెలిపారు. గురువారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో వరి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి సాయివర్మ,ఎంపీటీసీ బెదురు తిరుపతి పరిశీలించారు. రైతుబంధు సభ్యులు మల్లేశం, నాయకులు భాస్కర్ రెడ్డి, వంగర మల్లారెడ్డి,కోటి రెడ్డి,బొల్లు తిరుపతి, మల్లికార్జున్, మధు,శ్రీకర్, తిరుపతి రెడ్డి,పర్శరములు, వీఆర్ఎ అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామానికి చెందిన మస్కూరి సరిత రాజుల రెండవ కుమార్తె అక్షియకు అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో శాశ్వత చికిత్స తీసుకుంటున్నది. కాగా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.57,500 మంజూరీ అయ్యాయి. సదరు చెక్కును గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ఎంపీపీ గంగాధరి సంధ్యా రవీందర్ జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్ అందజేశారు. సర్పంచ్ యాదగిరి, కోనాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిటికుల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుఁన్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తాతో కలిసి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడానికి దేశంలోనే ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తు ందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డిఓ విజయేందర్ , కమిషనర్ విద్యదర్, వైస్ చైర్మెన్ జక్కిద్దిన్, స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, బబ్బురి రజిత గౌడ్, గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్ట య్య, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మామిడి విద్యారాణి శ్రీధర్, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, (సిఐ వీరప్రసాద్,) వార్డ్ అధ్యక్షుడు బాకీ స్వామి, వైద్య మెడికల్ ఆఫీసర్ హిరణ్ మహీ, వైద్యాధికారి లిఖిత్, మాధురి, నాయకులు ఎల్లం, కరీం, అటుకురి స్వామి, కుమార్, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూడవెల్లి ఆలయ చైర్మెన్‌గా పూజారి చంద్రం



నవతెలంగాణ-దుబ్బాక

ప్రసిద్ధ హరి హర క్షేత్రం కూడవెల్లి రామలింగేశ్వర ఆలయ నూతన చైర్మన్‌గా దుబ్బాక పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన పూజారి చంద్రం నియామకమయ్యారు. కమిటీ సభ్యులు ఎల్కపల్లి స్వామి, గొల్లపల్లి శ్రీనివాస్,ముక్క శ్రీనివాస్,కొండ్ర సుగుణ, సంఘం దుర్గయ్య, పాతూరి తిరుపతి,ఎక్స్ అఫీషియో మెంబర్‌గా శేష భటారి శ్రీనివాసచార్యులు నియమితులైనట్లు ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన వారిని ఎంపి శాలువాలతో సన్మానించారు. ఈనెల 21 నుండి జరగనున్న మాఘమాస కూడవెల్లి జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను వేగ వంతంగా చేస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. అనంతరం నూతన ఆలయ కమిటీ చైర్మన్ చంద్రంను ఎంపీపీ పుష్ప లత, జడ్పిటిసి రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కైలాష్, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతి కృష్ణలు శాలువాలు కప్పి సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రూ.80 లక్షలతో వార్డు అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డును రూ.80 లక్షలతో అభివృద్ధి చేస్తానని కౌన్సిలర్ పంబల అర్చన శివకుమార్ అన్నారు. గురువారం స్వగృహంలో వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. త్వరలోనే సీసీరోడ్లు, మురికి కాల నిర్మాణం చేపడ తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి 2014, 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు. మరోమారు బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. మరో 20 ఏండ్ల వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉంటుందన్నారు. చావు బతుకులో ఉన్న కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మతతత్వ పార్టీ బీజేపీకి ఓటు వేసే ప్రజలు లేరని ప్రస్తుతం ప్రజలకు సేవ చేసే భాగ్యం బీఆర్ఎస్ పార్టీ కే ఉందన్నారు. గజ్వేల్‌కు ఇప్పుడు దేశంలోనే గుర్తింపు లభిస్తున్నద న్నారు. అంతేకాకుండా నిరంతరంగా గజ్వేల్ అభివృద్ధిపై రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తున్నార న్నారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్టు వారు చెప్పారు. వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.

దుబ్బాక పద్మశాలి సమాజం అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పద్మశాలి సమాజం నూతన అధ్యక్షుడిగా గెలుపొందిన గాజుల తిరుపతిని,ఉపాధ్యక్షుడు ద్యావనపల్లి రవీందర్ లను దుబ్బాక మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల దేవేందర్ శాలువాలు కప్పి సన్మానించారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం



నవతెలంగాణ-నంగునూరు

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం, సుఖమయమని ప్రజా ప్రతినిధులు వెల్లడించారు. గురువారం నంగునూరు మండలంలోని పాలమాకుల, నంగునూరు తదితర గ్రామాల్లో ఆర్టీసీ కళాబృందంచే పాటలు పాడుతూ అవగాహన కల్పించారు. టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండీ సజ్జనార్‌ల ఆదేశాల మేరకు ఆర్టీసీ ప్రయాణం ముద్దు ప్రైవేట్ వాహన ప్రయాణం వద్దు అనే నినాదంతో ఆర్టీసీ కళాబృందంచె పాటల రూపంలో ప్రజలకు వివరంగా తెలియజేశారు. ప్రైవేట్ వాహనాలల్లో ప్రయాణం చేస్తు ఎవరికైనా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఎలాంటి ప్రమాద బీమా వర్తించదన్నారు. అదే ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తు ప్రమాదానికి గురైతే రూ.150,000ల బీమా వర్తించే సదుపాయం ఆర్టీసీ బస్సులో ఉన్నదని తెలియజేశారు. పాటల రూపంలో ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేయాలని ప్రజలకు వివరించారు. ఆర్టీసీ సిబ్బంది అంజయ్య, బాల కిషన్, సత్యనారాయణ గౌడ్, హైదరాబాద్ కళాబృందం ఇంచార్జి సంపత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేష్..

పోలీస్ వేషంలో ప్రజలను మోసగిస్తున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-జగదేవపూర్

పోలీస్ వేషంలో ప్రజలను మోసగిస్తూ నకిలీ తుపాకితో బెదిరిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను జగదేవపూర్ మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ఏసీపీ రమేష్ గురువారం తెలిపారు.

మునిగడప గ్రామానికి చెందిన గుర్రం నరేష్ అనే వ్యక్తి పోలీస్ యూనిఫాంలో దిగిన ఫోటోలను ఫ్రెండ్స్‌కు, బంధువులకు పంపించి ఇంటిలిజెన్స్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నట్టు చెప్పుకునేవాడు. అంతేకాకుండా యూనిఫాంలో ఉన్న ఫోటోను ఆన్‌లైన్ యాపుల్లో డీపీలుగా పెట్టుకుని అమ్మాయిలకు దగ్గరయ్యేవాడు. కొంత కాలం తర్వాత వారితో చనువు పెంచుకుని న్యూడ్ కాల్స్ మాట్లాడేవాడు. ఆ వీడియో కాల్స్ సేవ్ చేసుకుని తన కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లో పెట్టుకున్నానని పలు రకాలుగా వారిని బెదిరించేవాడు. అంతేకాకుండా పోలీస్ యూనిఫాంలో తిరుగుతూ బెదిరిస్తూ మోసాలకు పాల్పడేవాడు.

అయితే బుధవారం సాయంత్రం ఎస్ఐ కృష్ణమూర్తి, ఏఎస్ఐ వెంకట రమణారెడ్డి సిబ్బందితో కలిసి జగదేవపూర్ గ్రామ శివారులోని కెనాల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో బైక్‌పై వచ్చిన నరేష్ పోలీసులు ఆపగానే.. పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు వెంబడించి పట్టుకోగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అతని బ్యాగులో యూనిఫామ్ ధరించిన ఫోటోలు, ఒక బొమ్మ తుపాకి, ఒక ఎయిర్ గన్, రెండు సెల్ ఫోన్లు, డెల్ కంపెనీ లాప్టాప్, ఒక కింగ్స్టన్ పెన్ డ్రైవ్, ఒక హార్డ్ డిస్క్ లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. కాగా పోలీసులు వేషంలో ఎవరైనా బెదిరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని జగదేవపూర్ ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. నిందితునితో ఇబ్బందిపడిన మహిళలు, మరియు ప్రజలు ఎవరైనా ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు, లేదా సిద్దిపేట షీటీమ్- 7901640473, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్-9494639498, గజ్వేల్ ఎసిపి-8333998684 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారిపేర్లు అత్యంత గోప్యంగా ఉంటాయన్నారు.



ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

నవతెలంగాణ-జగదేవపూర్

ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి ఉంటుందని.. వారు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని సీడీపీఓ వెంకటరాజమ్మ అన్నారు. జగదేవపూర్ మండల అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ముగ్గురు అంగన్వాడి టీచర్ల పదవి విరమణ సన్మాన సభ జగదేవపూర్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ సిడిపిఓ వెంకటరాజమ్మ అంగన్వాడి సూపర్వైజర్లు హాజరై పదవి విరమణ పొందిన అంగన్ టీచర్లు జగదేవపూర్ రాజమణి ధర్మారం సులోచన గొల్లపల్లి పద్మ అంగన్వాడి టీచర్ల దంపతులను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. అనంతరం వారు అంకిత భావంతో చేసిన సేవలను గుర్తు చెస్తూ కొనియాడారు. మండల సూపర్వైజర్లు సునిత, రజిత పలు మండలాల సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సర్దన పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



నవతెలంగాణ-హవేలి ఘనపూర్

పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా అల్పాహారం గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ పంపిణీ చేశారు. హవేలీఘనపూర్ మండలం సర్దన ఉన్నత పాఠశాలలో పదవవ తరగతి విద్యార్థులకు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా అల్పాహారం పంపిణీ చేయడం ద్వారా విద్యార్థులకు ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేణు, రాజేందర్ రెడ్డి, సంతోష్, సంతోషి కార్యాలయ సిబ్బంది. ఫణిరాజ్, భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాడిగేదె మృతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మహిళా గ్రూపు స్త్రీనిధి ద్వార కొనుగోలు చేసిన గేదె సరిగా మేత మేయక మృతి చెందింది. మనోహరాబాద్ మండలం జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడ గ్రామానికి చెందిన ఎర్ర వెంకటమ్మ గత సంవత్సరం మహిళా గ్రూపు ద్వార స్త్రీ నిధి రుణం తీసుకుని సుమారు రూ.80 వేల విలువ గల పాడి గేదెను కొనుగోలు చేశారు. గేదె ద్వార వచ్చే పాలను అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడంతో పాటు రుణాన్ని తీరుస్తూ వస్తుంది. కాగా పాడి గేదె గత రెండు రోజులుగా సరిగా మేత మేయక అనారోగ్యంతో ఉండగా చికిత్సలు చేయించినప్పటికి పాడి గేదె గురువారం ఉదయం మృతి చెందింది. జీవనోపాదినిచ్చే పాడిగేదె మృతి చెందడంతో మహిళా రైతు ఎర్ర వెంకటమ్మ జీవనోపాదిని కోల్పోయినట్టు ఆవేదన వ్యక్తం చేస్తుంది. స్త్రీ నిధి లోన్‌ను మాఫీ చేసి ఇన్సరెన్స్ డబ్బులను అందించి ఆదుకోవాలని మహిళా రైతు కోరుతున్నారు.

మహిళలకు కోడి పిల్లల పంపిణీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో మహిళలకు నాటు కోడి పిల్లలను పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా రాణించేలా భరోసా కల్పిస్తూ కోడి పిల్లలను అందజేసినట్లు బాలవికాస వాటర్ ఫెడరేషన్ మెంబర్ బంక చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి జ్యోతి. హలుమల్ల నిర్మల, శాతవేని కవిత, వల్లపు రేణుక, బంక సారవ్వ, పోలు మల్లవ్వ, పోలు లావణ్య, దొంతరవేని కనకవ్వ, శాతవేని ప్రవళిక, శాతవేని మమత పాల్గొన్నారు.


గ్రామాభివృద్ధి కోసం అందరు సహకరించాలి



నవతెలంగాణ-తొగుట

గ్రామ అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాన్గల్ గ్రామంలో సర్పంచ్ ప్రేమల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ, వార్డు సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. గ్రామంలో మురుగునీరు, కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీ ఉన్న నిధులు అభివృద్ధి కోసం సరిపోనందున మండల పరిషత్ నుంచి నిధులు సమీకరించి గ్రామాభివృద్ధికి సహకరించాలని వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ వైస్ ఎంపీపీని కోరారు. సానుకూలంగా స్పందించిన వైస్ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ మందారం మల్లయ్య, వార్డు సభ్యులు బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

విజయవంతమైన ఆయుర్వేద వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండపాక

వెదురు పాక గాడ్ జన్మ దిన వేడుకలలో భాగంగా నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యాధికారులు డాక్టర్ కె.రజని, డాక్టర్ ఎస్.ఉమాదేవి, డాక్టర్ వై.సుజాతల నేతృత్వంలోని వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించి 225 మందికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేశారు. మందులు వాడిన తర్వాత అవసరాన్ని బట్టి సమీపంలోని ఆయుష్ వైద్య కేంద్రాన్ని సందర్శించి చికిత్స చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు, ఫార్మాసిస్టులు, ఎస్.ఎస్.ఓ లను క్షేత్రం పక్షాన అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించారు.

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ డెలిగేట్ మెంబర్ మదాడి జశ్వంత్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ డెలిగేట్ మెంబర్ మాదాడి జశ్వంత్‌రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దొడ్ల మహేష్ యాదవ్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ డెలిగేట్ మెంబర్ మాదాడి జశ్వంత్‌రెడ్డి గురువారం గ్రామానికి వచ్చి మృతి చెందిన మహేష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఐఎన్‌టీయూసి గజ్వెల్ నియోజక వర్గ అధ్యక్షులు నాగరాజు



యాదవ్, కుమ్మరి మహేష్‌లను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి గజ్వెల్ ఇంచార్జ్ గోవర్ధన్‌ముదిరాజ్, నాయకులు లడ్డుయాదవ్, నాగరాజు, అంజి, తేజ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలి



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌పై అనుచిత వాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న వెంటనే క్షమాపణలు చెప్పాలని మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాల్పడుతున్న ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో క్యూన్యూస్ ఆఫీస్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పెరుగు నరేందర్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు జాలిగం శంకర్, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేల్పుల శంకర్, మైసంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోలవేణి కుమారస్వామి, సీనియర్ నాయకులు కన్నం రాజు, కోహెడ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పెసరు సుధాకర్, పెర్యాల సంపత్ రావు, పల్లపు మల్లేశం, అఖిల్, ఓవేజ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై అవగాహన లేకుండా తీవ్రమైన అనుచితవ్యాఖ్యలు



చేసిన తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో సీఐ కిరణ్‌కు బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ముత్తి నేను వేణుగోపాలరావు, పరుశురాములు, హుస్నాబాద్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, గోనిరాజు పాల్గొన్నారు.

సింగరాయ జాతర పర్యాటక కేంద్రం వట్టి మాటలేనా

- కోటి రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తామని ఆదమరిచిన మంత్రి, ఎమ్మెల్యే
- మాజీ హౌడ్‌ఫెడ్ చైర్మన్, బీజేపీ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి

నవతెలంగాణ-కోహెడ

సింగరాయ జాతరను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ల మాటలు వట్టి మాటలేనా అని మాజీ హౌడ్‌ఫెడ్ చైర్మన్, బీజేపీ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వచ్చే జాతరకు మంత్రి, ఎమ్మెల్యేలు ప్రతియేడు దర్శనానికి వచ్చిన సందర్భంలో కోటి రూపాయల నిధులతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికి ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. మీరు అభివృద్ధి చేయకపోతే వచ్చే జాతర వరకు ప్రజల భాగస్వామ్యంతో స్వామివారి మెట్ల మార్గం మేమే అభివృద్ధి చేస్తామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సందర్శన చేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు ఎంపీ బండి సంజయ్‌ని విమర్శించిన విషయంపై ఆయన స్పందిస్తూ గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని గాలి తిరుగుడు అని విమర్శిస్తున్నారంటే కాంగ్రెస్ నాయకుల మానసిక స్థితి ఏవిధంగా ఉందో ప్రజలు అర్థం చేసుకొంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తున్నారని ఆయన కూడా గాలితిరుగుడేనా అని ఒకసారి కాంగ్రెస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఏనాడైనా గౌరవెల్లి భూనిర్వాసితుల బాధలు పట్టించుకున్నారా అని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులను విమర్శించే నైతికత కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ద్యాగటి సురేందర్,



ఉపసర్పంచ్ హనుమండ్ల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మ్యాకాల సురేందర్‌రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పిల్లి నర్సయ్య, జాలిగం రమేష్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బొమ్మగాని శివకుమార్, చేపూరి తిరుపతి, కక్కర్ల దామోదర్, లింగయ్య, లక్ష్మయ్య, నరాల శ్రీకాంత్, అక్కు శ్రీనివాస్, కోమటి సత్యనారాయణ, రామంచ రాంచంద్రరెడ్డి, ఎడమల రాజు, గాజుల వెంకటేశ్వర్లు, గోగికారి సతీష్, గొట్టం తిరుపతి రెడ్డి, బండ సుమన్ యాదవ్, కొండేటి నగేష్, రేవోజు రమేష్, ముంజ సాగర్, ఉత్తునూరి శ్రీకాంత్, ఆకుబత్తిని రమేష్, నంగునూరి తిరుపతి, కొనవేని రవి, సింగిరాల కుమారస్వామి, గాజుల రవి, చేపూరి సత్తయ్య, ఆకుల మహేష్, చిట్యాల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-కొండపాక

పుల్లూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ మాట్లాడుతూ విద్యార్థులపై విచక్షణరహితంగా ప్రవర్తించిన శ్రీనివాస్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టాయిలెటుకు వెళ్లి ఆలస్యంగా వచ్చిన విద్యార్థులపై ఇష్టం వచ్చినట్లు కర్రతో కొట్టడం సరి కాదన్నారు. గతంలో కూడా ఇలాంటి పనులకు పాల్పడ్డారని గుర్తు చేశారు. మరి ఈ విధంగా విద్యార్థులపై చేయి చేయించుకోవడానికి అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. వెంటనే ఈ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్, నాయకులు శివరాం ప్రశాంత్, సంతోష్, భాను తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



















నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో రెండో విడత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ కంటి గురించి పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీంతో జీవితంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.ఆధార్ కార్డు తీసుకువచ్చి ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు కంటి చూపుతో ఇబ్బందులు పడవద్దని రాష్ట్ర ప్రభుత్వం కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మీర్జాపూర్ సర్పంచ్ తరాల లతా మహేందర్, వంగ రామయ్య పల్లి సర్పంచ్ వంగ విజయలక్ష్మి, బల్లు నాయక్ తండా సర్పంచ్ రజిత, ఎంపీడీవో కుమారస్వామి, వైద్యాధికారుల్ను, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావులు అన్నారు. గురువారం మండలంలోని ఆరెపల్లి, చెంచల్‌చెర్వుపల్లి గ్రామాలలో కంటి వెలుగు కార్యాక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్‌ల ఆదేశాల మేరకు కంటి వెలుగు కార్యక్రమం మండలంలో ప్రజలందరికి చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే మనకు తెలియకుండానే అనేక దృష్టి సమస్యలు తలెత్తుతాయని అలాంటి వారికి తమ ఇంటి ముందుకే పరీక్షలు చేసుకునే విధంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగును మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఆరేపల్లి గ్రామ సర్పంచ్ లావుడ్య సరోజన దేవేందర్, ఉపసర్పంచ్ సాగరిక, ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో సురేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, చెంచల్‌చెర్వుపల్లి గ్రామ సర్పంచ్ సత్యవతి, ఎంపీటీసీ తూటి సుజాత, డాక్టర్ నిమ్ర తరుణమ్, ప్రతిభ శ్యామ్, సుభద్ర, ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని ములుగు గ్రామంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ ములుగు జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్‌లతో కలిసి కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పర్యవేక్షణలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టామన్నారు. షెడ్యూల్ ప్రకారం కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన అద్దాలను, వైద్య సేవలను అందిస్తామని తెలిపారు. 18 సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకునేలా ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ ప్రవీణ్, సర్పంచ్ మాధవి అంజిరెడ్డి,సెక్రటరీ శాంతి డాక్టర్ దీప్తి డాక్టర్ అలేఖ్య డిఇఓ దైవదానం ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 101 మంది కి కంటి స్క్రీనింగ్ చేశామని వైద్య అధికారి రాధ కిషన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 101 మందికి స్క్రీనింగ్ టెస్టులు చేశామన్నారు. ఇందులో 37 మందికి మోతిబిందు,16 మందికి కంటిపై కొవ్వు ఉన్నట్లు నిర్ధారించమన్నారు. 12 మందికి కంటి అద్దాలు,21 మందికి ప్రెస్క్రిపిషన్ అద్దాలు అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

శిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి ఏర్పాట్లు బాగున్నాయని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగులో ప్రతిఒక్కరు శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు శిబిరం ద్వారా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్, హెల్త్ సూపర్‌వైజర్ స్వామి, శ్యామల, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఏఎన్ఎంలు రజిని, అనురాధ, ఆశా కార్యకర్తలు స్వేచ్ఛా, కవిత, లావణ్య, పుష్ప లత, మహేశ్వరి ఉన్నారు.

నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు 2 తో ప్రతిఒక్కరి కంటి సమస్య తీరుతుందని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పి.కొండల్ రెడ్డి తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమ స్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు కార్య క్రమం ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు.ప్రతి గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహిస్తా రని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు 2 కార్యక్రమా న్ని ప్రారంభించిందన్నారు.ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని వారికి అందించే కంటి అద్దాలు, మందులను తీసుకోవాలని సూచించారు.అధి కారులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పి.కొండల్ రెడ్డి,వైద్య అధికారి రాధ కిషన్,ఎంపీడీవో శ్రీధర్,ఎంపీటీసీ సుతారు లలిత రమేష్,హెల్త్ సూపర్వైజర్,పంచాయతీ కార్యదర్శి,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తది తరులు ఉన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కంటి సమస్యలు ఉండకూడదని చేపట్టిన కంటి వెలుగు – 2 పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, తమ భవిష్యత్తును వెలుగులతో నిలుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు. కంటి వెలుగు పథకం రెండవ విడతను 24 వార్డులో జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు సూచనలతో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు పథకం సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే టోకెన్‌లను సైతం ఇంటింటికి పంపిణీ చేశామని, అందరి సహకారంతో కంటి వెలుగు పథకం విజయవంతం చేస్తామన్నారు. 100 రోజుల కంటి వెలుగు కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. మొదటి టేబుల్‌లో రిజిస్ట్రేషన్, రెండవ టేబుల్‌లో కంటి పరీక్ష, మూడవ టేబుల్‌లో డాక్టర్ కంటి పరీక్ష చేసి ఏదైనా కంటి సమస్య ఉంటే మందులు వెంటనే పంపిణీ చేయటం, 4వ టేబుల్ వద్ద ఆటో రిఫ్రాక్టర్ మిషన్ ద్వారా ఏదైనా కంటి సమస్య (పాయింట్ ఉందా అని పరిశీలించడం), 5 వ టేబుల్ వద్ద కంటి సమస్య ఉన్న వారికి కళ్ళద్దాల పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు

కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శవంతంగా ఉందని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ అన్నారు. కంటి వెలుగు పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్, చంద్లాపూర్ గ్రామాలలో కంటి వెలుగు పథకాన్ని జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ, అదనపు కలెక్టర్ ముజీమీల్ ఖాన్, ఎంపీపీ మాణిక్య రెడ్డిలు ప్రారంభించారు. కంటి వెలుగు పథకం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలిపారు. కంటి వెలుగు పథకంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి ఆపరేషన్లు రూపాయి ఖర్చు లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజారోగ్యంపైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రతి మనిషికి కంటి చూపు తప్పనిసరి అవసరమన్నారు. గ్రామాల్లో నివసించే ప్రజలకు వైద్యులను తీసుకొచ్చి పరీక్షలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో గంగాపురం సొసైటీ చైర్మన్ కనకరాజు, ఎంపిపి ఉపాధ్యక్షుడు కీసర పాపయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచ్ సుభాష్ గౌడ్, ఎంపిటిసి జ్యోతి చంద్రం, చంద్లాపూర్ సర్పంచ్ చంద్రకళ రవి గౌడ్, ఎంపిటిసి దుర్గారెడ్డి, ఎంపిడీఓ శ్రీనివాస్, వైద్యాధికారి సరిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రజలందరికీ దృష్టి లోపం ఉండకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి, డిఎల్పివో వేదవతి వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి కంటి చూపు బాగుంటే ఏ పనైనా చేసుకోగలమని ప్రకృతిలో ఉన్న ప్రదేశాలను వీక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి మౌనిక రాజిరెడ్డి, ఎంపీడీవో మున్నయ్య, తహసిల్దార్ సహదేవ్, వైద్య అధికారి మహారాజ్, ఎంబీఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం దుర్గాప్రసాద్, ఆర్ఐ భాను ప్రకాష్, ఉప సర్పంచ్ సత్తవ్వ, సిసి కృష్ణయ్య, ఆరోగ్య సిబ్బంది రాము, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ హవేలీ ఘనపూర్

ప్రమాదవశత్తు చెరువులో పడి మెదక్ పట్టణం ఫతేనగర్ వీధికి చెందిన ధర్మకర్త ఛత్వాజీ(61) మృతి చెందాడు. గురువారం మండల పరిధిలోని శమనాపూర్ గ్రామ శివారులోని రాజేష్ ని చెరువులో స్నానానికి దిగి రాకపోవడంతో చెరువులో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు కొంతకాలంగా పక్షవాతంతో కుడి కాలు కుడి చేతి పని చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుని కుమారుడు సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



నవ తెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని రాయపోల్ జెడ్పీటీసి లింగాలపల్లి యాదగిరి అన్నారు. రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త లాలు ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాలు అకాల మరణం బాధాకరమని ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అధైర్యపడవద్దు పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాల్ నర్స్, నాయకులు ఆంజనేయులు, మల్లేశం, రాజానర్సు, స్వామి,యాదగిరి,ఆనంద్, సందీప్ తదితరులు ఉన్నారు.

ధర్మాజీపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధి లోని ధర్మాజీపేట 8వ వార్డుకు చెందిన దుద్దెడ కనకవ్వ కు రూ.14 వేలు,మిట్టపల్లి రాము లు గౌడ్ కు రూ.9 వేలు,6 వ వార్డుకు చెందిన కే.సునీతకు రూ.60 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరైనట్లు 8 వ వార్డు కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ తెలిపారు.జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందజేశామన్నారు.బక్కరి గల్ల నరసింహులు,క్యాసర్ల బీరయ్య, కుమ్మరి స్వామి ఉన్నారు.

షీటీం పై అవగాహన కల్పించిన జిల్లా అధికారి



నవతెలంగాణ-చిన్న శంకంపేట

మహిళా శిశు వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం చారి అధ్యక్షతన మహిళా శక్తి కేంద్రం జాతీయ వయోజన దివ్యాంగుల హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు బాల్య వివాహాలు, ఆడపిల్లల అక్రమ అమ్మకాలు, జరుగుతున్నాయని, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, తల్లిదండ్రులు ఎలాంటి వేధింపులకు గురైన వయోవృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14 56 7, వికలాంగుల సమస్యలకు సంబంధించి దివ్యంగుల హెల్ప్ లైన్ 15 53 25 కి కాల్ చేస్తే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శ్రీశైలం, వయోవృద్ధుల క్షేత్రస్థాయి అధికారి బాలరాజు, మహిళా శక్తి కేంద్రం అధికారి సంతోషి, కవిత అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్ కుమార్, సంతోష్, శ్రీకాంత్, చందం, వాణి, రమ, మాలతీదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కంటివెలుగును ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఎవరూ దృష్టిలోపంతో ఉండొద్దనదే లక్ష్యంతో టీఆర్ఎస్ ప్రభుత్వం రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,కంటి సమస్యలు ఉన్నవారు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావ్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి, ఆకారం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కేంద్రాలనుఎంపీపీ కొత్తపుష్పాలత కిషన్ రెడ్డి, దుబ్బాక జడ్పీటిసి కడతల రవీందర్ రెడ్డి, ఆయా గ్రామ సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. కంటిచూపుతో ఎవరు కూడా బాధపడొద్దనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావు ఈ పథకం తీసుకొచ్చారని అన్నారు.రూపాయి ఖర్చు లేకుండా కంటి ఆపరేషన్లు చేసి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేస్తుందనివెల్ల డించారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.కార్యక్రమంలో తిమ్మాపూర్ పీ హెచ్ సి వైద్యాధికారి భార్గవి, వైద్య సిబ్బంది ఉన్నారు

జర్నలిస్టు పుట్టరాజుకు నవ తెలంగాణ బృందం సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట

73 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని దిశా సేవా సంస్థ, బహుజన గళం పత్రిక సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్తలకు, సామాజిక సేవకులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం- 2022 అవార్డులు అందజేశారు. దానిలో భాగంగానే రాయపోల్ మండల నవ తెలంగాణ రిపోర్టర్ పుట్టరాజుకు డా. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం-2022 వచ్చిన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా రీజియన్ మేనేజర్ రేవంత్ కుమార్ నవ తెలంగాణ సిద్దిపేట జిల్లా విలేకరుల సమావేశంలో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం సమాజాన్ని చైతన్యం చేస్తూ సామాజిక కోణంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తు ఎన్నో సమస్యలు ఎవరికి తీయడమే కాకుండా పరిష్కార మార్గాన్ని చూపించే విధంగా వార్తలు రాయడమే జర్నలిస్టు లక్షణం. జర్నలిస్ట్ పుట్ట రాజుకి డా. బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి-2022 పురస్కారం రావడం హర్షణీయం అన్నారు. వీరు మరింత బాధ్యతగా పనిచేస్తూ మరింత గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డెస్క్ ఇంచార్జ్ జంగయ్య, జిల్లా స్టాపర్ కృష్ణ, సిద్దిపేట పిసి ఇంచార్జ్ శ్రీనివాస్, గజ్వేల్ పిసి ఇంచార్జ్ యాదగిరి, సిద్దిపేట ఏడివిటీ ఇంచార్జ్ యాదగిరి, గజ్వేల్ ఎడివీటి ఇంచార్జ్ నరసింహారెడ్డి, సర్క్యులేషన్ ఇంచార్జ్ నారాయణ, వివిధ మండలాల నవతెలంగాణ విలేకరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు పునాది వేయండి



తల్లిదండ్రులకు మంత్రి హరీశ్‌రావు ఉత్తరం

నవ తెలంగాణ రాయపోల్

విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయడానికి తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా అవసరమని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్తరం పంపిస్తున్నారని రాయపోల్ మండలం వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య అన్నారు. గురువారం పాఠశాలలో మంత్రి పంపించిన ఉత్తరాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి అనేది వారి జీవితానికి తొలిమెట్టు అని ఇప్పటికే పాఠ్యాంశాల బోధన పూర్తయిందని మళ్లీ పాఠ్యాంశాలను రివిజన్ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఇంటి దగ్గర విద్యార్థులను టీవీ, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచుతూ వారిని చదువుకునేలా ప్రోత్సహించాలని, మంత్రి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ఉత్తరాలు పంపించడం జరుగుతుందన్నారు. ఉదయం, సాయంత్రం అల్పాహారం అందిస్తూ పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆత్మవిశ్వాసంతో చదవండి- చదువులో పోటీ పడండి. కష్టమైన చదువును-ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితం సాధించండి. ఇష్టపడి చదవండి- అమ్మానాన్నల ఆశయాలు నెరవేర్చండి. అంటూ మంత్రి విద్యార్థులకు ఉత్తేజాన్ని కల్పిస్తున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింగరావు, తులసీదాస్, మెట్టయ్య, వరప్రసాద్ పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా కంటి వెలుగు

అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

రూపాయి ఖర్చు లేకుండా కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు కంటి పరీక్షలు చేసి అద్దాలు కూడా పంపిణీ చేస్తారని అన్నారు దీనిని గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, సర్పంచ్ రోమాల శంకర్, ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఎంపీఓ శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి శ్వేత, ఉపసర్పంచ్ శంకర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజేందర్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు నర్ర రాజేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో రాత్రి బి ఆర్ఎస్ కార్యకర్తలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారుగా 500 మందికి పైగా భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచ ప్రశాంత్ ప్రకాష్, గౌస్, స్వామి ,తోపాటు తదితరులు పాల్గొన్నారు

దరఖాస్తులకు ఆహ్వానం

నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి అర్హత కలిగి 25 నుండి 55 సంవత్సరాల వయస్సు గలవారు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 28 లోపు దరఖాస్తులను దౌల్తాబాద్ కస్తూరిగా బాలికల విద్యాలయంలో అందజేయాలని కోరారు. నెల వేతనం 9750 గా ఉంటుందని తెలిపారు.

గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ హవేలీ ఘనాపూర్

ప్రమాదవశత్తు ఆటో, బైక్ ఢీకొట్టడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం మెదక్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం బుధవారం గాంధీ ఆసుపత్రి తరలించా రు. గురువారం హవేలీ ఘనాపూర్ ఏ ఎస్ ఐ సంయుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం నాగపూర్ గ్రామానికి చెందిన కూది పోచయ్య 51 మృతి చెందాడు.మృతుడు పోచయ్య బుధవారం మెదక్ నుండి నాగపూర్ గ్రామానికి వెళుతుండగా మెదక్ బోధన్ ప్రధాన రహదారిపై ఆటో బైక్ డీకొని తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ సంయుద్దీన్ తెలిపారు.